సాక్షి
అనంతపురం

ఆదివారం । 8 । జనవరి । 2023



చీనీ టన్ను రూ.30 వేలు
అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం చీనీకాయలు టన్ను గరిష్ట ధర రూ.30 వేలు పలికాయి. మార్కెట్‌కు 15 టన్నులు అమ్మకానికి వచ్చాయి.



టమాట కిలో రూ.8
అనంతపురం శివారులోని కక్కలపల్లి మండీలో శుక్రవారం కిలో టమాట గరిష్టంగా రూ.10, కనిష్టంగా రూ.2.50 చొప్పున పలికినట్లు అధికారులు తెలిపారు.

గరిష్టం/కనిష్టం
31.8°/14.2°

జిల్లా అంతటా శనివారం చలి వాతావరణం కొనసాగింది. పగటి ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదయ్యాయి. రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయి.



శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

అనంతపురం జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 9346917084 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
రాయదుర్గం	రూ. 630/-	గుంతకల్	రూ. 785/-
కళ్యాణదుర్గం	రూ. 475/-	ఉరవకొండ	రూ. 730/-
సింగనమల	రూ. 845/-	రాప్తాడు	రూ. 700/-
అనంతపురము అర్బన్	రూ. 790/-	తాడిపత్రి	రూ. 725/-

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

న్యూస్‌రీల్

ఆ ఒక్కటీ... అడక్కు..!!
- పూర్వ ఏడీఏ సనావుల్లా అక్రమాలపై ఆడిటర్ల విచారణ

కణేకల్లు: కణేకల్లు వ్యవసాయ విత్తనోత్పత్తిక్షేత్రంలో అక్రమాలు నిగ్గు తేల్చేందుకు రంగంలో దిగిన ఆడిటర్లు తమకు అప్పగించిన పనిని పూర్తి చేశారు. పూర్వ ఏడీఏ సనావుల్లా పదేళ్ల కాలంలో రికార్డులను సక్రమంగా నిర్వహించకుండా, ఆదాయ వ్యయాలు సరిగా చూపకుండా, నిధులను భారీస్థాయిలో దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలున్నాయి. ఫారం బకాయిపడిన సొమ్మును ఓటీఎస్ ద్వారా రూ.78.36 లక్షలను ప్రభుత్వం ఇటీవలే చెల్లించగా... ఇందులో కూడా ఓ వ్యక్తి ఖాతా నుంచి తన భార్య ఖాతాకు రూ.13.85 లక్షలు మళ్లించుకున్న విషయం విదితమే. ఈ వ్యవహారంపై సీరియస్‌గా ఉన్న రాష్ట్ర వ్యవసాయశాఖ కమిషనర్.. సనావుల్లా పని చేసిన సమయంలోని రికార్డులన్నీ పరిశీలించేందుకు ఆడిటర్లను నియమించింది. ఆడిటర్లు యోగానందరెడ్డి, రాంబాబు, మాధవి, అన్నపూర్ణ ఐదు రోజుల పాటు రికార్డులన్నీ క్షుణ్ణంగా ఆడిట్ చేశారు. నిధుల దుర్వినియోగంపై ఆడిటర్లను అడిగితే 'ఆ ఒక్కటి అడక్కండి.. కమిషనర్‌కు నివేదిక అందజేస్తాం' అని సమాధానమిచ్చారు. నివేదికలో ఏముంది.. పూర్వ ఏడీఏపై ఎటువంటి చర్యలు తీసుకుంటారోనన్న చర్చ అందరిలోనూ ఉత్కంఠ రేపుతోంది.

నేడు గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష
అనంతపురం అర్బన్: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో ఆదివారం గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. జిల్లాలో 26 కేంద్రాల్లో రెండు సెషన్లుగా ఉదయం 10 నుంచి 12 వరకు, మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పరీక్ష ఉంటుందని వివరించారు. అభ్యర్థులు నిర్దేశిత సమయానికి అర గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించబోమని తెలిపారు. హాల్ టికెట్‌తో పాటు ఏదేని ప్రభుత్వ గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని సూచించారు.

పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
అనంతపురం శ్రీకంఠంసర్కిల్: గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప తెలిపారు. శనివారం ఆయన అనంతపురం జేఎన్‌టీయూ వద్దనున్న పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు, వంద మీటర్ల దూరం వరకు 144 సెక్షన్ అమలు చేస్తున్నామని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసివేయిస్తామన్నారు. ఎస్పీ వెంట ఇన్‌చార్జ్ డీఎస్పీ మహబూబ్ బాషా, వన్‌టౌన్ సీఐ రవిశంకరరెడ్డి పాల్గొన్నారు.

అంగన్‌వాడీలు బలోపేతం



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఉషశ్రీచరణ్, చిత్రంలో ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, కలెక్టర్లు నాగలక్ష్మి, బసంత్‌కుమార్



జిల్లాపరిషత్ సర్వ సభ్య సమావేశానికి హాజరైన ఉమ్మడి జిల్లా సభ్యులు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు

- రాష్ట్ర వ్యాప్తంగా బాలామృతం ప్లస్ అమలు
- అంగన్‌వాడీ కేంద్రాల అద్దెల పెంపునకు చర్యలు
- రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ వెల్లడి
- వాడీవేడిగా ఉమ్మడి జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశం

అనంతపురం సిటీ: అంగన్‌వాడీలను మరింత బలోపేతం చేస్తామని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కె.వి.ఉషశ్రీచరణ్ తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తల్లో బాధ్యత పెంచి, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల కోసం బాలామృతం ప్లస్‌ను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తామని ప్రకటించారు. ఉమ్మడి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం అనంతపురంలోని జెడ్పీ కార్యాలయ సమావేశ భవన్‌లో చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన శనివారం జరిగింది. ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డి, హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యేలు అనంత వెంకట్రామిరెడ్డి (అనంతపురం), శ్రీధర్‌రెడ్డి (పుట్టపర్తి), అనంతపురం కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, అనంత జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, జెడ్పీ సీఈఓ భాస్కర్ రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్లు, జెడ్పీటీసీ, కో- ఆప్షన్ సభ్యులు, ఎంపీపీలు హాజరయ్యారు. ఐసీడీఎస్, వైద్య ఆరోగ్య, వ్యవసాయం, గృహ నిర్మాణం, ఇంజినీరింగ్ శాఖలపై చర్చ జరిగింది. పలు అంశాలపై సభ్యులు ప్రశ్నల వర్షం కురిపించారు.

అంగన్‌వాడీల పనితీరుపై ధ్వజం
అంగన్‌వాడీ కార్యకర్తలు కొందరు బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తున్నారని జెడ్పీటీసీ సభ్యులు మూకుమ్మడిగా ధ్వజమెత్తారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కాంట్రాక్టర్లు నాసిరకం సరుకులు సరఫరా చేస్తున్నా అధికారులు ఎటువంటి చర్యలూ తీసుకోలేదన్నారు. తమ మండలంలో కొందరు కార్యకర్తలు 12 గంటల వరకు ఉండి, ఆ తరువాత ఆయాలకు బాధ్యత అప్పగించి ఇళ్లకు వెళ్లిపోతున్నారని బుక్కరాయసముద్రం జెడ్పీటీసీ సభ్యుడు భాస్కర్ ఆరోపించారు. మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా మార్చాలని బెళుగుప్ప జెడ్పీటీసీ సభ్యురాలు మమత కోరారు. అంగన్‌వాడీ కేంద్రాలపై సూపర్‌వైజర్ల పర్యవేక్షణ కొరవడిందని చిలమత్తూరు జెడ్పీటీసీ సభ్యురాలు అనూష ధ్వజమెత్తారు. రక్తహీనతతో అమ్మాయిలు, గర్భిణులు, బాలింతలు నరకయాతన అనుభవిస్తున్నారని జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ వివరించారు. ఈ అంశాలన్నింటిపై మంత్రి ఉషశ్రీచరణ్ స్పందించారు. ఏజెన్సీ ప్రాంతాలకే పరిమితమైన బాలామృతం ప్లస్‌ను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు లేని చోట కొత్త కేంద్రాల ఏర్పాటుతో పాటు పక్కా భవనాలు కూడా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అంగన్‌వాడీ కేంద్రాల అద్దెను సైతం పెంచనున్నట్లు వెల్లడించారు. అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలకూ ముఖ హాజరు తప్పనిసరి చేస్తున్నామని తెలిపారు.

వైద్యుల పనితీరుపై ఆగ్రహం
పీహెచ్‌సీల్లో పని చేసే వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండడం లేదని సభ్యులు ఆరోపించారు. ఒబుళదేవరచెరువు పీహెచ్‌సీ భవనం దుస్థితికి చేరుకున్నా అధికారులు పట్టించుకోవడం లేదని జెడ్పీటీసీ సభ్యుడు ఉంట్ల దామోదర్‌రెడ్డి తెలిపారు. అనంతపురం జీజీహెచ్‌లో కొందరు ఉద్యోగులు రోగులతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని నార్పల జెడ్పీటీసీ సభ్యురాలు నాగరత్నమ్మ తెలిపారు. పీహెచ్‌సీల్లో అభివృద్ధి కమిటీ సభ్యుల ప్రమేయం లేకుండా పనులు చేయడం ఎంత వరకు సమంజసమని లేపాక్షి జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు. ఆస్పత్రుల్లో డాక్టర్లు పత్తా లేకుండాపోయారని కణేకల్లు జెడ్పీటీసీ సభ్యురాలు పద్మావతి తెలిపారు. పీహెచ్‌సీ నిర్మాణానికి రూ.1.65 కోట్లు మంజూరైనా, పనులు పిల్లర్లకే పరిమితమయ్యాయని రొద్దం ఎంపీపీ చంద్రశేఖర్ ఆరోపించారు. అమడగూరు, మహమ్మదాబాద్ పశువైద్యశాలలకు డాక్టర్లను నియమించాలని జెడ్పీటీసీ సభ్యురాలు కవిత విజ్ఞప్తి చేశారు. పంట నష్ట పరిహారం రాని వారికి న్యాయం చేయాలని పుట్లూరు జెడ్పీటీసీ సభ్యురాలు సువర్ణ కోరారు. కొందరు లబ్ధిదారులు పట్టాలు అమ్ముకుంటున్నారని, గడువులోగా ఇళ్లు కట్టుకోకపోతే రద్దు చేస్తామని నోటీసులు ఇవ్వాలని లేపాక్షి జెడ్పీటీసీ శ్రీనివాసరెడ్డి సూచించారు. వ్యవసాయ, ఇంజినీరింగ్ శాఖలపైనా చర్చ జరిగింది.

మరణాలు ఆందోళనకరం
మాతా శిశు మరణాలను తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చుపెడుతోంది. అయినా ఉమ్మడి జిల్లాలో ఇంకా మాతా శిశు మరణాలు కొనసాగుతుండడం ఆందోళనకరం. గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలి. పిల్లల ఇమ్యునైజేషన్ కార్యక్రమం కోసం అవసరమైన వ్యాక్సినేషన్ క్యారియర్లు అందుబాటులో ఉంచాలి.
– వెన్నపూస గోపాల్‌రెడ్డి, ప్రభుత్వ విప్

రెయిన్‌గన్లపై విచారణ చేయాలి


టీడీపీ హయాంలో కోట్లాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన రెయిన్‌గన్లు దుర్వినియోగమయ్యాయి. అవి ఎక్కడున్నాయో ఎవరికీ తెలియడం లేదు. ఉన్నాయా, పాడయ్యాయా ఏదో ఒకటి తేల్చాలి. ప్రత్యేక కమిటీతో విచారణ చేయిస్తే మంచిది.
– గోరంట్ల మాధవ్, ఎంపీ, హిందూపురం

వైద్యులపై చర్యలు తీసుకోవాలి


విధులకు గైర్హాజరవుతూ, అందుబాటులో లేకుండా పోతున్న వైద్యాధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఇప్పటి వరకు ఏయే డాక్టర్లు అందుబాటులో లేరు, వారు ఎన్ని నెలలుగా రావడం లేదో తేల్చాలి. అద్దె గదుల్లోని అంగన్‌వాడీ కేంద్రాలకు అద్దె పెంచుతున్నట్లు తెలపడం సంతోషం. అంగన్‌వాడీ కేంద్రాలన్నీ సొంత భవనాల్లో ఉండేలా చర్యలు తీసుకుంటే మంచిది.
– అనంత వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే, అనంతపురం అర్బన్

అపోహలు తొలగించండి


జగనన్న కాలనీల్లో ఇళ్లు కట్టుకునే లబ్ధిదారుల్లో బిల్లులు రావనే అనుమానాలు ఉన్నాయి. సాంకేతిక సమస్యలు ప్రధాన అడ్డంకిగా మారినట్లు తెలిసింది. ప్రజల్లోని అపోహలు తొలగించి, వారిలో చైతన్యం తేవాలి. అంటు మిద్దెలు కట్టుకున్న వారికీ బిల్లుల చెల్లింపులో ఉన్న అడ్డంకులు, ఇబ్బందులు తొలగిస్తే చాలా మంది ముందుకొస్తారు. జెడ్పీ నిధులను ఏ జిల్లాకు ఎంత కేటాయిస్తున్నారో తెలపాలి. రెండు జిల్లాలకు సమానంగా ఉండాలి.
– శ్రీధర్‌రెడ్డి, ఎమ్మెల్యే, పుట్టపర్తి

పేదల ఆరోగ్యానికి పెద్దపీట
రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోంది. ఆస్పత్రుల్లో ఎక్కడ ఖాళీలున్నాయో రిపోర్టు తెప్పించుకొని భర్తీ చేస్తున్నాం. అనీమియా కేసులు ఎక్కువ కావడానికి సకాలంలో ఆస్పత్రులకు వెళ్లపోవడమే కారణం. అనీమియా బాధితుల్లో ధైర్యం నింపి, వారిలో చైతన్యం తీసుకువచ్చేందుకు ప్రజాప్రతినిధులు కూడా ప్రయత్నం చేయండి. వేడి నీళ్లు విధిగా తీసుకునేలా చూడండి. రక్తహీనత, బాల్య వివాహాలు, టీనేజీ ప్రెగ్నెన్సీ వంటి అంశాల్లో జిల్లా వెనుకబడి ఉంది. అంగన్‌వాడీల్లో పౌష్టికాహారం, గర్భిణులకు మధ్యాహ్నం భోజనం అందిస్తున్నాం. కౌలు రైతులకు ఇతర రైతుల్లాగా ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నాం.
– ఎస్.నాగలక్ష్మి, కలెక్టర్, అనంతపురం

తీర్మానాలు
జెడ్పీ సర్వసభ్య సమావేశంలో ప్రధానంగా మూడు అంశాలను సభ్యుల అనుమతి కోసం ప్రతిపాదించారు. అందులో మూడు రాజధానులకు మద్దతు, మిగులు బడ్జెట్‌లో ఆర్‌ఓ ప్లాంట్ల నిర్మాణం, జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలోని పాడుబడిన భవనాలను కూల్చివేసి, వాటి స్థానంలో షాపింగ్ మాల్ నిర్మించేలా చేసిన ప్రతిపాదనలను సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు.

ప్రాధాన్యాన్ని బట్టి నిధుల కేటాయింపు
ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకమైన సమస్యలు ఉన్నాయి. అయితే నిధుల కేటాయింపు విషయంలో రెండు జిల్లాలకూ సమ ప్రాధాన్యం ఇస్తున్నాం. సమస్యలు ఎక్కడైతే ఎక్కువగా ఉన్నాయో ఆయా ప్రాంతాలకు కొంచెం ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాల్సి వస్తోంది. నిధులు చాలవనుకుంటే మీరు రండి (పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని ఉద్దేశించి). నేనూ మీ వెంట వస్తా. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలుద్దాం. మరిన్ని నిధులు కావాలని అడుగుదాం. ఆ విధంగా నిధులు తెచ్చుకొని మరింత అభివృద్ధి సాధించుకుందాం.
– బోయ గిరిజమ్మ, చైర్‌పర్సన్, జిల్లా పరిషత్

10th/ఇంటర్ ఫెయిల్
పాస్ గ్యారంటీ కోచింగ్ హాస్టల్ కలదు
తేజ రఘువీర టవర్స్, అనంతపురము 9948567527, 9490859421

OFFICE AUTOMATION
Exam Center : Govt. Polytechnic, ATP
Certificate Eligible for Group-2, 4 Non-executive & Junior Assistant Posts.
Exam Fee Last Date : 17-01-2023
Cont : 9440323907
vijayacomputerint.com

మాంటిస్సోరి ఎలీట్ E.M. స్కూల్
CBSE, న్యూఢిల్లీ
మేము ఉద్యోగాలు నియామకం చేపడుతున్నాము.
టీచింగ్
✓ I-X తరగతులకు సబ్జెక్టులు ఉపాధ్యాయులు (B.Ed. లేదా D.Ed. తో UG/PG)
✓ మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ ఫ్యాకల్టీ XI-XII తరగతులకు & జూనియర్ లెక్చరర్లు (కనీసం 5 సంవత్సరాల అనుభవం, IIT, JEE టీచింగ్)
నాన్ టీచింగ్
✓ అకౌంటెంట్ ✓ ట్యూటర్లు ✓ రికార్డ్ అసిస్టెంట్ ✓ కంప్యూటర్ ఆపరేటర్లు ✓ DTP ఆపరేటర్లు ✓ హాస్టల్ వార్డెన్లు ✓ సంరక్షకులు
✓ వంటమనుషులు ✓ మెస్ సర్వర్లు ✓ డ్రైవర్లు ✓ క్లీనర్లు ✓ వాచ్‌మెన్‌లు ✓ స్కావెంజర్లు
ఇంటర్వ్యూ 08 జనవరి 2023 నుండి 15 జనవరి 2023 వరకు 10-00 AM నుండి ప్రారంభమవుతుంది.
అడ్రస్ : మాంటిస్సోరి ఎలీట్ E.M. స్కూల్ మరూరు టోల్ గేట్ దగ్గర, చాపట్ల రోడ్, గొల్లపల్లి (గ్రామం), రాప్తాడు (మండలం) అనంతపురము (జిల్లా) పిన్ కోడ్ - 515 672
మరింత సమాచారం 8340038384
admin@montessorieliteschool.com
www.montessorieliteschool.com

విజిలెన్స్ మెరుపు దాడులు

- 146 క్వింటాళ్ల బియ్యం పట్టివేత
- అనంతపురం శివారులో ఘటన
- చిక్‌బళ్లాపూర్‌కు తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడి



విజిలెన్స్ అధికారులు పట్టుకున్న బియ్యం

అనంతపురం శ్రీకంఠంసర్కిల్: అక్రమంగా తరలిస్తున్న ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు శనివారం మెరుపుదాడి చేసి పట్టుకున్నారు. కర్నూలు జిల్లా నుంచి ఐషర్ వాహనంలో కర్ణాటకకు అక్రమంగా తరలిస్తున్న 146 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని అనంతపురం శివారులోని గోపాల్ ధాబా వద్ద విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. బియ్యం స్వాధీనం చేసుకుని, వాహనాన్ని సీజ్ చేశారు. బియ్యం తరలిస్తున్న శ్రీసత్యసాయి జిల్లా బుక్కపట్నం మండలం ధూపంపల్లికి చెందిన పి.నరసింహారెడ్డి, ధర్మవరానికి చెందిన వాహన యజమాని చీమల రాజశేఖర్‌ను అదుపులోకి తీసుకుని త్రీటౌన్ పోలీసులకు అప్పగించినట్లు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఎస్పీ జి.వీరరాఘవరెడ్డి తెలిపారు. కర్నూలు జిల్లా బైరాపురం ప్రాంతం నుంచి కార్డుదారుల నుంచి తక్కువ ధరకు పీడీఎస్ బియ్యం సేకరించి కర్ణాటకలోని చిక్‌బళ్లాపూర్ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయించాలనే ఉద్దేశంతో తరలిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు.

అక్రమ బియ్యం నిల్వలు సీజ్
గార్లదిన్నె: కార్డుదారుల నుంచి తక్కువ ధరకు సేకరించిన 128 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని గార్లదిన్నె మండలం శిరివరం పొలాల్లో అక్రమంగా నిల్వ ఉంచినట్లు సమాచారం అందడంతో శనివారం దాడి చేసి పట్టుకున్నామని విజిలెన్స్ ఎస్‌ఐ ఫణీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. ఈ బియ్యాన్ని చిక్‌బళ్లాపూర్‌కు తరలిస్తున్నట్లు తేలిందన్నారు. బియ్యాన్ని సీజ్ చేసి ఆత్మకూరు సివిల్ సప్లయిస్ స్టాక్‌పాయింట్‌కు తరలించామన్నారు. ఈ కేసులో కల్లూరుకు చెందిన గుజ్జల రామాంజనేయులును అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామన్నారు. కార్యక్రమంలో సీఎస్‌డీటీ ధనలక్ష్మి, విజిలెన్స్ ఇంజినీర్ రవీంద్రనాథ్, మహేష్‌రెడ్డి, మనోహర్, వీఆర్‌ఓ మమత, తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధరతో ధాన్యం సేకరణ

- ఏ గ్రేడ్ క్వింటా రూ.2,060, బీ గ్రేడ్ రూ.2,040
- ఎకరాకు 25 క్వింటాళ్ల వరకు ధాన్యం కొనుగోలు
- 4,200 టన్నుల సేకరణ లక్ష్యంగా పౌరసరఫరాల సంస్థ కార్యాచరణ



బొమ్మనహాళ్‌లో రైతులతో మాట్లాడుతున్న పౌరసరఫరాల సంస్థ డీఎం నీలమయ్య

అనంతపురం అర్బన్: అన్నదాతకు జగనన్న సర్కార్ అండగా నిలుస్తోంది. ఎకరాకు 25 క్వింటాళ్ల వరకు పౌర సరఫరాల సంస్థ ద్వారా వరి ధాన్యం సేకరించాలని నిర్ణయించింది. కణేకల్లు, బొమ్మనహాళ్, డీ.హీరేహాళ్ ప్రాంతాల్లో మూడు పీఏసీఎస్‌లు (ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు), 37 ఆర్‌బీకేల పరిధిలో 4,200 టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా కార్యాచరణ రూపొందించారు. ఉద్దేహాళ్ సొసైటీ ద్వారా ఉద్దేహాళ్, గౌనూరు ప్రాంతాల్లో ధాన్యం సేకరణ ప్రక్రియను ప్రారంభించారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ఏ గ్రేడ్ క్వింటాలు రూ.2,060, బీ గ్రేడ్ రూ.2,040తో రైతుల నుంచి వరి ధాన్యం సేకరిస్తారు. జిల్లాలో సార్టెక్స్ మిల్లులు లేని కారణంగా ఇక్కడ సేకరించిన ధాన్యాన్ని చిత్తూరు, తిరుపతి మిల్లులకు పంపించనున్నారు.

రైతు ఖాతాల్లోకి నగదు
మద్దతు ధరతో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుంది. విక్రయించేందుకు ఆసక్తి ఉన్న రైతులు పేర్లు నమోదు చేసుకోవచ్చని అధికారులు చెబుతున్నారు. ధాన్యం సేకరణకు సంబంధించిన నగదు నేరుగా రైతు ఖాతాల్లోకే ప్రభుత్వం జమ చేస్తుంది. రైతు పట్టాదారు పాసు పుస్తకం, ఫోన్ నంబర్‌తో ఆధార్ అనుసంధానమైన బ్యాంక్ ఖాతా తీసుకుని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఆ వెంటనే సంబంధిత రైతు ఎఫ్‌టీఓ (ఫండ్ ట్రాన్స్‌ఫర్ ఆర్డర్) క్రియేట్ అవుతుంది. మిల్లరు ధాన్యం తీసుకున్న వెంటనే ఆన్‌లైన్‌లో నమోదవుతుంది. ఎఫ్‌టీఓ ఆధారంగా రైతు ఖాతాకు నగదు జమ వుతుంది.



ఆకస్మిక మరణం
మాటలకందని ఆప్యాయతానురాగాలతో మా అందరి హృదయాలలో చెరగని ముద్రవేసి ఆప్యాయతలు, అనురాగాలు పంచిన ఆకస్మికంగా స్వర్గస్తులైనారని తెలుపుటకు చింతిస్తున్నాము. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థిస్తూ...
శోకతప్త హృదయాలతో...
నాన్న: మద్దిరెడ్డి శివారెడ్డి
అమ్మ: మద్దిరెడ్డి భారతి
అన్న: మద్దిరెడ్డి తేజేశ్వర్‌రెడ్డి
చిన్నాన్న: మద్దిరెడ్డి ఈశ్వర్‌రెడ్డి
చిన్నమ్మ: మద్దిరెడ్డి చిన్నారమ్మ
నానమ్మ: మద్దిరెడ్డి వన్నూరమ్మ
జననం : 26-09-2004
మరణం : 07-01-2023
కీ.శే. మద్దిరెడ్డి చరణ్ కుమార్ రెడ్డి గారు
పూలకుంట గ్రామం, అనంతపురము మండలం
గమనిక : 08-01-2023 వ తేది ఆదివారం మధ్యాహ్నం 3-00 గం॥లకు అనంతపురము మం॥, పూలకుంట గ్రామం నందు అంత్యక్రియలు నిర్వహించబడును.

క్లుప్తంగా

ఎస్కేయూ ఖోఖో జట్టు ఎంపిక



యూనివర్సిటీ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు

అనంతపురం సప్తగిరి సర్కిల్: ఈ నెల 9 నుంచి 12వ తేదీ వరకూ కాకినాడలోని జేఎన్‌టీయూలో జరిగే సౌత్‌జోన్ అంతర్ యూనివర్సిటీల ఖోఖో పోటీల్లో పాల్గొనే ఎస్కేయూ జట్టు ఎంపిక ప్రక్రియ శనివారం ముగిసింది. ఈ ప్రక్రియను వర్సిటీ రెక్టార్ మల్లికార్జున రెడ్డి పర్యవేక్షించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ శ్రీనివాసన్, కోచ్ వన్నూరుస్వామి, మేనేజర్ శివానంద పాల్గొన్నారు.

'పది'లో అనంతను అగ్రగామిగా నిలుపుదాం



సూచనలిస్తున్న ఆర్జేడీ ఎం.వెంకటకృష్ణారెడ్డి

అనంతపురం: అభ్యసన సామర్థ్యాల్లో వెనుకడిన పదో తరగతి విద్యార్థులు... పరీక్షల్లో గట్టెక్కేలా సొంతంగా మెటీరియల్ రూపకల్పన చేసి ఇవ్వాలని ఉపాధ్యాయులకు ఆర్జేడీ ఎం.వెంకటకృష్ణారెడ్డి సూచించారు. అనంతపురంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను శనివారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో సమావేశమై మాట్లాడారు. గత ఏడాది డిసెంబర్ 14వ తేదీ నుంచి అమలు చేస్తున్న అనంత సంకల్పం కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలన్నారు. ఈ విషయంగా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పదో తరగతి ఫలితాల్లో జిల్లాను అగ్రగామిగా నిలిపేలా సమష్టిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

M.Sc. నర్సింగ్
కోర్సుకు అడ్మిషన్లు జరుగుచున్నవి
మేనేజ్‌మెంట్ కోటాకు అడ్మిషన్లు జరుగుచున్నవి.
మేనేజ్‌మెంట్ కోటాకు చివరి తేది : జనవరి 20
అర్హత: B.Sc. నర్సింగ్ With One Year Experience
Post Basic నర్సింగ్ With One Year Experience
Age Maximum 45 Years
Speciality Seats: Medical Surgical Nursing, OBG, Paediatric Nursing, Psychiatric Nursing and Community Health Nursing
అనుభవం కల B.Sc. నర్సింగ్ tutors కావలెను
సంప్రదించండి: డా॥ బి.బాలాకుమారి
శ్రీ సాయి నర్సింగ్ ఇన్‌స్టిట్యూషన్స్
గుత్తిరోడ్, అనంతపురము
సెల్: 9701005534, 9490494481, 9440683312

- ఎడ్లబండిని ఢీకొన్న ఐచర్ వాహనం
- ఇద్దరు కూలీలు అక్కడికక్కడే దుర్మరణం
- మరో వ్యక్తికి తీవ్ర గాయాలు
- ఘటనా స్థలంలోనే రెండు ఎద్దులూ మృతి

రెక్కాడితేగానీ డొక్కాడని జీవితాలు వారివి. సువర్ణముఖి తల్లినే నమ్ముకుని బతికే బడుగుజీవులు. రోజులాగే ఇసుక తెచ్చేందుకు ఎద్దులబండిపై తెల్లవారు జామునే ఇంటి నుంచి బయలు దేరిన వారి జీవితాలు... మార్గమధ్యంలోనే తెల్లారిపోయాయి. వెనుకనుంచి మృత్యువులా వచ్చిన ఐచర్ వాహనం ఎద్దుల బండిని ఢీకొనగా ఇద్దరు కూలీలు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. ఈ ఘటన రెండు కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది.

తెల్లారిన జీవితాలు!

మడకశిర(అగళి): అగళి సమీపంలోని 544వ జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజాము 5 గంటల సమయంలో ఐచర్ వాహనం వేగంగా వచ్చి ఎడ్ల బండిని ఢీ కొన్న ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఇదే ప్రమాదంలో రెండు ఎద్దులు కూడా మృత్యువాత పడ్డాయి. వివరాల్లోకి వెళితే....అగళి మండలం కసాపురం గ్రామానికి చెందిన తిమ్మేగౌడ్(35), గోవిందప్ప(42) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు. వీరు రోజూ సువర్ణముఖి నదికి వెళ్లి ఎద్దులబండిలో ఇసుక నింపేవారు. తద్వారా వచ్చే డబ్బులతో కుటుంబాలను పోషించుకునేవారు. ఈ క్రమంలోనే శనివారం తెల్లవారుజాము కసాపురం గ్రామానికి చెందిన శివన్నతో కలిసి ఎద్దులబండిలో తిమ్మేగౌడ్, గోవిందప్ప సువర్ణముఖి నదికి బయలుదేరారు. అగళి సమీపంలోని జాతీయరహదారిపైకి రాగానే రొళ్ల వైపు నుంచి గొర్రెల ఎరువు లోడుతో వస్తున్న ఐచర్ వాహనం వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో తిమ్మేగౌడ్, గోవిందప్ప అక్కడికక్కడే మృతి చెందారు. శివన్న తీవ్ర గాయంగా గాయపడ్డాడు. రెండు ఎద్దులు అక్కడికక్కడే మృతి చెందాయి. తీవ్రంగా గాయపడిన శివన్నను స్థానికులు తుమకూరు ఆస్పత్రికి తరలించారు. అతివేగంగా వచ్చి ఎడ్ల బండిని ఢీ కొన్న ఐచర్ బోల్తా పడగా, వాహనంలోని గొర్రెల ఎరువు బస్తాలు చెల్లాచెదురయ్యాయి. ఘటనా స్థలానికి స్థానిక ఎస్‌ఐ లావణ్య, మడకశిర సీఐ సురేష్‌బాబు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతుల కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ లావణ్య తెలిపారు.

మడకశిర ఆస్పత్రిలో పోస్టుమార్టం

తిమ్మేగౌడ్, గోవిందప్ప మృతదేహాలను పోలీసులు మడకశిర ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి మెడికల్ ఆఫీసర్ శశిరేఖ ఆధ్వర్యంలో పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగించారు. స్థానిక ఎమ్మెల్యే తిప్పేస్వామి ప్రమాద ఘటన పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.



మృతుడు గోవిందప్ప

మృతుల కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకోవడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. తిమ్మేగౌడ్‌కు వివాహం కాగా, సంతానం లేదు. గోవిందప్పకు భార్య, కుమారుడు ఉన్నారు.

పొగమంచు వల్లే ప్రమాదం!

అగళి మండలంలో కనిష్ట ఉష్ణోగ్రత నమోదవుతుండగా, తెల్లవారుజామున పొగమంచు కమ్మేస్తోంది. శనివారం కూడా పొగమంచు ఎక్కువగా ఉంది. దీంతో రోడ్డుపై ఉన్న ఎద్దుల బండి కనిపించక ఐచర్ వాహనం డ్రైవర్ వేగంగా వచ్చి ఢీ కొన్నట్లు తెలుస్తోంది.



ఐచర్ బోల్తాపడి చల్లా చెదురైన ఎరువు బస్తాలు



మృతుడు తిమ్మేగౌడ్

ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్

అనంతపురం శ్రీకంఠంసర్కిల్: పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలు, ఆలయాల్లో చోరీకి పాల్పడుతున్న వ్యక్తిని అనంతపురం మూడో పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి రూ.4.60 లక్షల విలువైన నాలుగు ద్విచక్ర వాహనాలు, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వివరాలను శనివారం మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ కత్తి శ్రీనివాసులు వెల్లడించారు. శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలోని రేగాటిపల్లి సర్కిల్‌లో నివాసం ఉంటున్న పఠాన్ మన్సూర్‌ఖాన్ భవన నిర్మాణ కార్మికుడిగా సెంట్రింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. తాగుడు, గంజాయి లాంటి చెడు వ్యసనాలకు బానిస. సెంట్రింగ్ పనితో వచ్చే డబ్బు తన వ్యసనాలు తీర్చుకునేందుకు సరిపోకపోవడంతో చోరీలకు పాల్పడేవాడు. రాత్రి సమయంలో తలుపులు వేసిన ఆలయాలు, దుకాణాల్లో చొరబడి విలువైన సామగ్రి అపహరించుకెళ్లేవాడు. గతంలో ధర్మవరం, అనంతపురము వన్‌టౌన్; కొత్తచెరువు, అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో చోరీలు చేసి జైలుకు వెళ్లి వచ్చాడు. అయినా అతనిలో మార్పు రాలేదు. పైగా మారు తాళం ఉపయోగించి ద్విచక్ర వాహనాలను అపహరించుకెళ్లడం మొదలు పెట్టాడు. తాజాగా అనంతపురం నాల్గో పట్టణ పోలీస్ స్టేషన్‌తో పాటు శ్రీసత్యసాయి జిల్లా హిందూపురంలోని పలు ఆలయాల్లో చోరీలకు పాల్పడ్డాడు. కేసుల దర్యాప్తులో భాగంగా పక్కా ఆధారాలతో నిందితుడు మన్సూర్‌ఖాన్‌ను గుర్తించి శనివారం అరెస్ట్ చేశారు. నిందితుడి అరెస్ట్‌లో చొరవ చూపిన ఎస్‌ఐ వలిబాషా, సిబ్బందిని ఎస్పీ ఫక్కీరప్ప, ఇన్‌చార్జ్ డీఎస్పీ మహబూబ్‌బాషా అభినందించారు.



నిందితుడిని అరెస్ట్ చూపుతున్న పోలీసులు

హత్యాయత్నం కేసులో టీడీపీ కార్యకర్తల అరెస్ట్

గుంతకల్లు: హత్యాయత్నం కేసులో నిందితులుగా ఉన్న ఆరుగురు టీడీపీ కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాలను గుంతకల్లు రెండో పట్టణ సీఐ గణేష్ శనివారం వెల్లడించారు. ఈ నెల 5వ తేదీ రాత్రి గుంతకల్లులోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో హాజీ (వైఎస్సార్‌సీపీ కార్యకర్త)పై జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు (టీడీపీ) కళావతి భర్త చిన్న రామాంజినేయులు, అతని సోదరుడు హనుమన్న, టీడీపీ పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్, నాయకులు బండారు నగేష్, అనిల్, రఘు దాడి చేశారు. ఘటనలో తీవ్రంగా గాయపడిన హాజీని తొలుత స్థానిక ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తీసుకెళ్లారు. బాధితుడు హాజీ ఫిర్యాదు మేరకు అదే రోజు పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. శనివారం ఉదయం ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసి, న్యాయమూర్తి ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు.

ముగిసిన పాలిటెక్నిక్ కళాశాలల క్రీడాపోటీలు

అనంతపురం సప్తగిరి సర్కిల్: పాలిటెక్నిక్ అంతర్ కళాశాలల క్రీడా పోటీలు శనివారం సాయంత్రం ముగిసాయి. మూడు రోజుల పాటు జరిగిన ఈ పోటీల్లో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ విభాగంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఓవరాల్ చాంపియన్‌గా నిలిచింది. గింపు కార్యక్రమానికి ప్రభుత పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జయచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

'పురం'లో బంగారు దుకాణాల మూత

హిందూపురం: కర్ణాటక పోలీసులు విచారణ పేరుతో తమను వేధిస్తున్నారంటూ పట్టణానికి చెందిన పలువురు బంగారు దుకాణదారులు ఆవేదన వ్యక్తం చేశారు. మైసూరులో పట్టుబడిన కొందరు తాము కొట్టేసిన నగలను హిందూపురంలో విక్రయించినట్లు తెలపడంతో కర్ణాటక పోలీసులు తనిఖీలు చేపట్టేందుకు వచ్చారు. ముందుగానే ఈ విషయం తెలుసుకున్న మెయిన్‌బజారులోని బంగారు దుకాణ యజమానులు దుకాణాలు మూసి వేసి వెళ్లిపోయారు.

యువకుడి ఆత్మహత్య

డి.హీరేహాళ్ (రాయదుర్గం): అనారోగ్య పరిస్థితిని తాళలేక ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన మేరకు.. డి.హీరేహాళ్ మండలం హెచ్‌ఎస్ తండాకు చెందిన శంకర్‌నాయక్ (30) కొంత కాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. పలు ఆస్పత్రుల్లో చికిత్స చేయించినా నయం కాలేదు. దీంతో జీవితంపై విరక్తి పెంచుకున్న అతను.. శనివారం కడుపు నొప్పి తాళలేక ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రామకృష్ణారెడ్డి తెలిపారు.

కొడుకు మృతిని జీర్ణించుకోలేక..

గార్లదిన్నె: చేతికి అందివచ్చిన కొడుకు మృతి చెందడంతో మనస్తాపం చెందిన తండ్రి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన మేరకు... గార్లదిన్నె మండలం పెనకచెర్లకు చెందిన ఓబులప్ప (57) తనకున్న అర ఎకరా పొలంతో పాటు కౌలుకు మరికొంత భూమి తీసుకుని వరి సాగుతో కుటుంబాన్ని పోషించుకునేవాడు. వ్యవసాయానికి చేదోడుగా ఉన్న కొడుకు గత ఏడాది మృత్యువాతపడడంతో ఓబులప్పకు దిక్కుతోచలేదు. అప్పటి నుంచి కొడుకునే తలుచుకుంటూ మదనపడుతూ వచ్చిన ఓబులప్ప శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో క్రిమి సంహారక మందు తాగాడు. అపస్మారక స్థితిలో పడి ఉన్న అతన్ని కుటుంబసభ్యులు గమనించి 108 అంబులెన్స్ ద్వారా అనంతపురంలోని సర్వజనాస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్సకు స్పందించక అతను మృతి చెందాడు. ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు గార్లదిన్నె ఎస్‌ఐ సాగర్ తెలిపారు.

ఇన్‌స్పైర్ కప్ ఫైనల్‌లో ఏఎస్‌ఏ

అనంతపురం సప్తగిరి సర్కిల్: అనంత క్రీడా మైదానం వేదికగా సాగుతున్న అండర్-16 బాలికల ఇన్‌స్పైర్ ఫుట్‌బాల్ కప్ పోటీల్లో ఫైనల్‌కు అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ (ఏఎస్‌ఏ) జట్టు చేరింది. స్థానిక అనంత క్రీడాగ్రామంలో తొలి సెమీఫైనల్ రౌండ్ పోటీ శనివారం ఉత్కంఠగా సాగింది. గోవా జట్టుపై 2-0 గోల్స్ తేడాతో ఏఎస్‌ఏ జట్టు గెలుపొంది ఫైనల్‌కు చేరుకుంది. రెండో సెమీఫైనల్ మ్యాచ్ కంపాషన్, యువ జట్ల మధ్య మ్యాచ్ ఆదివారం ఉదయం జరగనుంది. ఈ మ్యాచ్‌లో గెలుపొందిన జట్టుతో ఏఎస్‌ఏ జట్టు తలపడనుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛోఫెర్రర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రతిభ చాటిన క్రీడాకారులను అభినందిస్తూ ట్రోఫీలను ప్రదానం చేశారు. అనంత వేదికగా జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీలను నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్డీటీ స్పోర్ట్స్ డైరెక్టర్ సాయికృష్ణ, ఫుట్‌బాల్ కో-ఆర్డినేటర్ దాదాఖలందర్ పాల్గొన్నారు.

మ్యాచ్‌ల వివరాలు...

- కంపాషన్ (గోవా), తడం (చెన్నై) జట్ల మధ్య జరిగిన తొలి మ్యాచ్‌లో కంపాషన్ జట్టు 5-0 గోల్స్ తేడాతో విజయం సాధించింది. జట్టులో ఫాతిమా బ్రగాంజ 3, పెర్ల్ ఫెర్నాండేజ్, రియా పత్రే చెరో గోల్ సాధించారు.
- యువ (జార్ఖండ్), వైఎస్సార్ జిల్లా స్పోర్ట్స్ స్కూల్ జట్ల మధ్య జరిగిన రెండో మ్యాచ్‌లో 2-1 గోల్స్ తేడాతో యువ జట్టు విజయం సాధించింది. జట్టులో గీత, నిషా చెరో గోల్‌ను సాధించారు.
- మూడో మ్యాచ్‌లో చెన్నైకు చెందిన తడం, లైఫ్ స్పోర్ట్స్ ఫుట్‌బాల్ క్లబ్ జట్లు తలపడ్డాయి. 9-0 గోల్స్ తేడాతో తడం జట్టు విజయం సాధించింది. జట్టులో అనీష 5, జస్టినా 2, గోదావరి, హోసిక చెరో గోల్ సాధించారు.
- నాల్గో మ్యాచ్‌లో అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ, కంపాషన్ జట్లు తలపడగా.. 2-0 గోల్స్ తేడాతో అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ జట్టు విజయం సాధించింది. జట్టులో అనూష, సాయి వర్షిత చెరో గోల్‌ను సాధించారు.



తలపడుతున్న అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ, గోవా జట్లు



ఉత్తమ డిఫెండర్‌గా నిలిచిన తడం క్రీడాకారిణి హోశికకు ట్రోఫీ అందిస్తున్న మాంఛో ఫెర్రర్

నిరుద్యోగ యువతకు ఉచిత ఉపాధి శిక్షణ

అనంతపురం రూరల్: నిరుద్యోగ యువతకు ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ అసిస్టెంట్ డైరెక్టర్ గోవిందరాజులు తెలిపారు. 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు, పదో తరగతి పాస్/ఫెయిల్ అయినవారు అర్హులు. మూడు నెలల పాటు ఎలక్ట్రీషియన్ కోర్సుపై శిక్షణ ఇస్తారు. శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు. మరింత సమాచారానికి 90323 45188, 94400 44121లో సంప్రదించవచ్చు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

నవోదయ/APRS కోచింగ్
■ SPLNS : నవోదయ / రెసిడెన్షియల్ కోచింగ్, అనంతపురము నందు, నవోదయ కొత్త బ్యాచ్ జనవరి 19వ తేదీ నుండి ప్రారంభం అగును. హాస్టల్ వసతి కలదు. సెల్ : 9703274862 [A-752452]

సైనిక్/నవోదయ/RMS
■ నవోదయ-2023 షార్ట్‌టర్మ్ కోచింగ్ & సైనిక్ స్కూల్, నవోదయ, RMS-2024 లాంగ్‌టర్మ్ కోచింగ్ జనవరి 17 నుండి ప్రారంభం. # రఘు సైనిక్ స్కూల్, అనంతపురం. 9966538953. [A-752453]

HOME TUTIONS
■ Inter, Diploma, 10th Maths General & Home Tuitions are available timings are your choice. Cell: 9505277169, 7989646177. [A-752448]

శేఖర్ కోచింగ్ సెంటర్
■ 10th / ఇంటర్ ఫెయిల్, ఇంటర్ రెగ్యులర్ ట్యూషన్స్, హాస్టల్ కలదు. శేఖర్ కోచింగ్ సెంటర్, C/o. PRK జూనియర్ కాలేజ్, 3వ రోడ్డు, Opp: G.R. ఫంక్షన్ హాల్, ATP. సెల్: 9440045441. [A-7606]

SPOT ADMISSIONS
■ B.Sc. (నర్సింగ్), B.Sc. (MLT), BPT (ఫిజియోథెరపీ)లో తక్కువ ఫీజుతో మేనేజ్‌మెంట్ (స్పాట్ అడ్మిషన్స్) సీట్స్ కోసం సంప్ర॥ G.మురళి, 9030661651, ATP. [A-752460]

పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ
■ గ్రామ సచివాలయం / పోలీస్ కానిస్టేబుల్/S.I. (ప్రిలిమ్స్ & మెయిన్స్) / స్పోకెన్ ఇంగ్లీష్ / RRB / VRO / VRA అభ్యర్థులకు ఉచిత శిక్షణకై సంప్ర॥ లిటిల్ ఫ్లవర్ స్కూల్, ATP. 9290200675. [A-243]

DISTANCE EDUCATION
■ కమలసాయి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా UG కోర్సెస్ BA, B.Com, B.Sc, B.Li.Sc) & PG కోర్సెస్ (MA, M.Com, M.Sc, MBA, M.Li.Sc) & Open 10th & Inter & B.Ed అడ్మిషన్స్, సప్తగిరి సర్కిల్, ATP. ఫోన్: 8328279245 [V-6033]

REAL ESTATE

PLOT FOR SALE
■ GMR COLONY, Alamuru Road, Anantapur. AHUDA approved open plots for sale. Cont: 9392183377, 9281024684, 9391756322. [A-224]

■ HIGHWAY COUNTY, Beside APS Warehousing Godowns, near SVIT, NH 44, AHUDA approved plots for sale. 9392183377, 9281024684, 9391756322. [A-225]

■ GREEN COUNTY, Rapthadu, NH 44, AHUDA approved open plots for sale. Cont: 9392183377, 9281024684, 9391756322. [A-226]

TO-LET
■ ATP టౌన్ రామచంద్రానగర్ రెవెన్యూకాలనీ రామాలయానికీ ఉత్తరాన H.No. 13-1-727, 1st ఫ్లోర్ 100% వాస్తు 24 Hrs. వాటర్‌తో ఇల్లు అద్దెకు కలదు సంప్ర. : 7989357223. [H-792764]

EMI ద్వారా ప్లాట్లు
■ శ్రీలక్ష్మీ టౌన్ షిప్ నందు EMI పద్ధతిలో రెసిడెన్షియల్ / కమర్షియల్ ప్లాట్స్ తక్కువ ధరల్లో డెవలప్‌మెంట్స్‌తో కలవు. వెంటనే సంప్ర॥ సెల్: 9676313671, 9063213405. [A-752441]

4 HOUSES FOR SALE
■ ATP, రామ్‌నగర్, మెయిన్ రోడ్డులో కమ్మభవన్ దాటిన తర్వాత, కెనరా బ్యాంక్ ఎదురుగా, శ్రీ ప్యారడైజ్ అపార్ట్‌మెంట్ నందు 5వ ఫ్లోర్‌లో, వాస్తు ప్రకారం తూర్పు, ఉత్తరం ఫేస్ గల 4 హౌసెస్ అమ్మకమునకు కలవు. సంప్ర॥ సెల్: 9440216013, 7780706531. [A-752457]

3 BHK FLAT FOR SALE
■ అనంతపురము రామ్‌నగర్, 80ft రోడ్డు, PARK VIEW HEIGHTS అపార్ట్‌మెంట్ నందు అన్ని వసతులు, కార్ పార్కింగ్, వుడ్‌వర్క్, POP ఉన్న ఉత్తరం ఫేస్ 3 బెడ్ రూమ్స్ లగ్జరీ ఫ్లాట్ అమ్మబడును. Cont : 9966030786, 7013106544. [A-2275]

LEASE
■ కాటికాని కాలువ గ్రామంలో 15 ఎకరముల దానిమ్మతోట లీజుకు కలదు. & శ్రీనగర్ కాలనీ నీరుప్రగతి పార్కు దగ్గర రాజరాజేశ్వరి APARTMENT లో 303 FLAT 2BHK SALE కి కలదు. Contact : 9346326525. [A-254]

SERVICES

TOURS & TRAVELS
■ కాకతీయ హాలిడేస్ గంగా పుష్కరాలు గంగోత్రి 7 రోజులు 20 ఏప్రిల్ / గంగా పుష్కరాలు హరిద్వార్ నేపాల్ 12 రోజులు 17 ఏప్రిల్ / గంగా పుష్కరాలు వారణాసి 12 రోజులు14ఏప్రిల్. Ph: 9716179357 [HA-89353]

బంగారం కొనబడును
■ మీ బంగారం, వెండి, డైమండ్స్, బ్యాంక్స్ / ఫైనాన్స్‌లో తాకట్టు వున్నవి, మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్ / షిప్పింగ్ (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డ్ ట్రేడింగ్ కం. 73821 14647 [V-6030]

OLDAGE HOME
■ పిల్లలు, వృద్ధులు, పేషంట్లను చూసుకోవడానికి 24/7, 12గం. ఆడ, మగ కేర్ టేకర్స్ మీ ఇంటి వద్దకే పంపబడును. DR.Home Care, Anantapur, ✆ 8885025620. [T-609]

శ్రీ కృష్ణ జ్యోతిష్యాలయం
■ మైసూర్ కి చెందిన ప్రఖ్యాత జ్యోతిష్యులు శ్రీ జనార్దన్ జ్యోషి గారు మీ హస్తరేఖ, జాతకం చూసి సంపూర్ణ భవిష్యత్ చెప్పెదరు. విద్య, ఉద్యోగ, వ్యాపార, సంతాన, స్త్రీ/పురుష ప్రేమ, భార్యభర్తల సమస్య, ఆరోగ్యం, వ్యాపారం, విదేశీయానం, మనశాంతి మొ॥ అన్ని సమస్యలకు శాస్త్రోక్తంగా, ఆతీశ్రంగా సంపూర్ణ పరిహారం చూపబడును. దూర ప్రాంతాలవారు ఫోన్ ద్వారా సంప్రదించవచ్చును : 9908626148. [A-235]

RHEUMATOLOGIST
■ కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల్లో మొట్టమొదటి ఏకైక కీళ్ళవ్యాధి నిపుణులు. డాక్టర్. ఎ.స్వజన, M.D., DM., NIMS (Hyd) ప్రత్యేకతలు : చేతులు, మడిమలు, కీళ్ళల్లో నొప్పి, వాపు రావడం, ప్రొద్దున్నే లేవగానే నడవలేకపోవడం పాదాలు వాపులు రావడం అరిచేతి వ్రేళ్ళు వాపులు రావడం వెన్ను మెడ వంగడం, కాళ్ల బొటనవ్రేళ్లపై పుండ్లు రావడం, వెన్నుపూస వంగిపోవడం, మోకాళ్ళు అరిగిపోవడం, నోటిలో యర్రపుండ్లు రావడం, చిన్నపిల్లల కీళ్ళనొప్పులకు చూడబడును. క్లినిక్ జీవన్ రాయలసీమ సూపర్ స్పెషాలిటీ, గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా, కలెక్టర్ ఆఫీస్, కర్నూలు. 08518-255502, సెల్: 81064 60012 [L-793211]

అద్దెకు | అమ్మకం | రియల్ ఎస్టేట్ | ఫర్నీచర్స్ | ఆటోమొబైల్ | కంప్యూటర్స్ | సర్వీసెస్ | కావలెను
ప్రకటన గోరంత ! స్పందన కొండంత !!
క్లాసిఫైడ్ 4 లైన్లు రూ 270/- అదనపు లైను రూ 60/- (GST 5% అదనం)
ప్రతి 3 ప్రకటనలకు 1 ప్రకటన ఉచితం
ప్రాంతీయ కార్యాలయం : సాక్షి తెలుగు దినపత్రిక, పంజాబ్ నేషనల్ బ్యాంక్ పైన, రాజు రోడ్డు, అనంతపురము.
ANANTHAPURAMU : 9010567770, 9492288307, 9010588846, 9243295650, TADIPATRI : 9912220722
DHARMAVARAM : 9912220726, 9912220727, HINDUPUR : 9912220723, 9705346587,
KADIRI : 9010593486, GUNTAKAL : 9010223701, MADAKASIRA : 9010206238, RAYADURG : 9010470185

WANTED
■ VRA పెస్ట్ కంట్రోల్ నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (Q: డిగ్రీ) & ఫీల్డ్ స్టాఫ్ (Q: 10th) వెంటనే కావలెను. రిలయన్స్ డిజిటల్స్ ప్రక్కన, సుభాష్ రోడ్, ATP. 8977799028, 9121178565. [A-752454]

■ S.S. సెక్యూరిటీ సర్వీసెస్ నందు అనంతపురం & పెనుకొండలో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్ కావలెను. జీతం : 12-15 వేలు, P.F., E.S.I. కలదు. సెల్: 8247595187, 6281028095. [A-752455]

■ నిరుద్యోగ యువతులకు శుభవార్త, 100% శిక్షణ, Job, ఉచిత భోజన వసతితో, మరిన్ని వివరాలకు NICETS, ATP. సెల్: 95779 81999, 82999. [A-2267]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573633520, 9059633520 [M-1203191]

■ NRI తల్లిదండ్రులను, వృద్ధులను వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు, ఆయాలు, కేర్‌టేకర్స్ M/F హెల్పర్లు కావలెను. Salary 14-20K వసతి + భోజనం కలదు. ✆ 91608 35559, 78158 35561 [B-781]

■ తేజ మీడియా నందు పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి మండలాల వారిగా విలేకర్లు (రిపోర్టర్స్) కావలెను. 7382472349 email: tejamedia.hr@gmail.com [G-776112]

■ ప్రముఖ సంస్థ నందు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అనంతపురం లోకల్ వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. సంప్ర : 89993 99992, 91828 00741 [L-793232]

■ MNC కంపెనీలో Work From Home Opportunity చేయుటకు జిల్లాలు వారీగా స్త్రీ / పురుషులు కావలెను. నెలకు 30వేలు వరకు సంపాదించుకోవచ్చు. ఫోన్ : 9014563015 [V-11415]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-792805]

■ కావలెను: అనంతపురంలో ప్రముఖ ప్లైవుడ్ షాపు నందు పనిచేయుటకు అనుభవం గల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర॥ 9676358269, 6309310104. [A-253]

■ ప్రముఖ FMCG కంపెనీ కొరకు TATA ACE డ్రైవర్లు కావలెను. జీతం: 12 వేలు + బత్తాలు 3 వేలు + బోనస్. & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 15 వేలు. అనంతపురం లోకల్ వారికి ప్రాధాన్యత. సెల్: 7981187143. [A-752456]

■ ATP, MNC కంపెనీకి 30 నుండి 65 సం॥లు గల వారు, మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగిన (M/F), Agents గా కావలెను. సంప్ర॥ 7780117898. [A-752459]

■ WANTED: దివ్యశ్రీ ఫోటోగ్రఫీ ఆఫీస్, అనంతపురములో పనిచేయుటకు లేడీస్ కావలెను. కంప్యూటర్ అనుభవం ఉండాలి. సెల్: 9502632445, 9440289110. [A-752458]

■ ఉద్యోగ అవకాశములు : ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశము మా కన్సల్టెన్సీ నుండి అన్ని రకముల ఉద్యోగములు చూపించబడును. సెల్: 8886744187, అనంతపురము. [A-752461]

■ ఫ్యాక్టరీలో వాచ్‌మెన్‌గా పనిచేయుటకు భార్యభర్తలు కావలెను. వసతి సదుపాయం కలదు. సంప్రదించవలసిన నెంబర్ : 9246365655. అడ్రస్: భైరవనగర్, 3వ క్రాస్, అనంతపురం. [A-242]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-776007]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ, SRM బిల్డర్స్‌కు టీమ్ లీడర్స్ కావలెను. నెలకు 25 వేలకు పైగా సంపాదన. ఇన్సెంటివ్స్+బోనస్‌లు, టీమ్‌తో కలిపి పనిచేయడం, టీమ్‌ని మేనేజ్‌చేయడం, కంపెనీని డెవలప్ చేయడం. 18 సం॥ దాటిన ప్రతి ఒక్కరూ అర్హులే. 9989452444, 9988228999. [A-752450]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లైయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

చికిత్స పొందుతూ విద్యార్థి మృతి

- మూడు రోజుల క్రితం బాగేపల్లి సమీపంలో రోడ్డు ప్రమాదం



చరణ్‌రెడ్డి (ఫైల్)

రాప్తాడురూరల్: మూడు రోజుల క్రితం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ విద్యార్థి... చికిత్సకు స్పందించక శనివారం మృతి చెందాడు. వివరాలు... అనంతపురం మండలం పూలకుంటకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు, చియ్యేడు సింగిల్ విండో అధ్యక్షుడు పూలకుంట శివారెడ్డి కుమారుడు చరణ్‌రెడ్డి (19) బెంగళూరులోని ఓ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈ నెల 5న సాయంత్రం బెంగళూరు నుంచి తన స్నేహితుడితో కలిసి ద్విచక్రవాహనంలో స్వగ్రామానికి బయలుదేరాడు. కర్ణాటకలోని బాగేపల్లి సమీపంలోకి చేరుకోగానే వాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొంది. ద్విచక్ర వాహనం నడుపుతున్న చరణ్‌రెడ్డి తలకు బలమైన గాయమైంది. స్థానిక పోలీసులు వెంటనే స్పందించి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న శివారెడ్డి, కుటుంబసభ్యులు హుటాహుటిన అక్కడకు చేరుకుని చరణ్‌రెడ్డిని బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, సీనియర్ నాయకుడు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ బెడదూరి గోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రామగిరి మండల కన్వీనర్ రమేష్, తాటిచెర్ల సర్పంచ్ అమర్‌నాథ్‌రెడ్డి తదితరులు బెంగళూరుకు వెళ్లి బాధితుడిని పరామర్శించారు. అయితే చికిత్సకు స్పందించక శనివారం ఉదయం 11 గంటలకు చరణ్‌రెడ్డి మృతి చెందాడు. చరణ్‌రెడ్డి అంత్యక్రియలు ఆదివారం నిర్వహించనున్నట్లు సమాచారం.

నాలుగు దశాబ్దాల 'అపూర్వ' సమ్మేళనం

అనంతపురం: వారంతా నాలుగు దశాబ్దాల తర్వాత ఒక్కచోట చేరారు. వివిధ వృత్తులు, ఉద్యోగాలతో వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డవారు చదువుల అమ్మ ఒడిలో కలుసుకున్నారు. ఆత్మీయ పలకరింపులతో అభివాదాలు చేస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. నాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతపురంలోని జేఎన్‌టీయూ క్యాంపస్ కళాశాల ఇందుకు వేదికైంది. కళాశాలలో 1983-87 బ్యాచ్ ఇంజినీరింగ్ పూర్తి చేసిన విద్యార్థుల సమ్మేళనం శనివారం జరిగింది. తరగతి గదులను పరిశీలించి సంతోషపడ్డారు. నాటి చిలిపి అల్లర్లను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమానికి జేఎన్‌టీయూ (ఏ) వీసీ జింకా రంగజనార్ధన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇదే కళాశాల 1983-87 బ్యాచ్‌లో ఇంజినీరింగ్ పూర్తి చేశానని, అప్పటి స్నేహితులను ఇలా కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పూర్వ విద్యార్థుల సహకారంతోనే వర్సిటీ పురోగతి సాధ్యమైందన్నారు. గురువుల స్ఫూర్తితోనే తామందరమూ ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డామని, ఇది ఎంతో ఆనందించదగ్గ విషయమన్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన యూపీఎస్సీ మాజీ సభ్యుడు ప్రొఫెసర్ వై. వెంకట్రామిరెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జేఎన్‌టీయూ రెక్టార్ ఎం.విజయకుమార్, రిజిస్ట్రార్ సి.శశిధర్, ప్రొఫెసర్లు హెచ్.సుదర్శనరావు, శంకర్, గుంటూరు చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ జనరల్ విజయలక్ష్మి, మాజీ ప్రొఫెసర్లు డాక్టర్ గోవిందరాజులు, డాక్టర్ ప్రహ్లాదరావు తదితరులు పాల్గొన్నారు.



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

సెల్‌ఫోన్ నుంచి మంటలు

కళ్యాణదుర్గం: సెల్‌ఫోన్ నుంచి మంటలు వ్యాపించిన ఘటన శనివారం కళ్యాణదుర్గంలో చోటుచేసుకుంది. వివరాలు... శనివారం సాయంత్రం తన సెల్‌ఫోన్(రెడ్ మీ నోట్-7 (ప్రో) సక్రమంగా పనిచేయడం లేదంటూ కళ్యాణదుర్గానికి చెందిన షరీఫ్ స్థానిక మెకానిక్ మహబూబ్ బాషకు ఇచ్చాడు. దీంతో సెల్‌ఫోన్‌లో బ్యాటరీ వేసి పరిశీలిస్తుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన దుకాణదారు వెంటనే ఆ సెల్‌ఫోన్‌ను బయటకు విసిరేశాడు. మంటల్లో సెల్‌ఫోన్ పూర్తిగా కాలిపోయింది. షార్ట్ సర్క్యూట్ కారణంగానే సెల్‌ఫోన్‌లో మంటలు చెలరేగి ఉంటాయని ఈ సందర్భంగా దుకాణదారు వెల్లడించారు.



క్లుప్తంగా

వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకోవాలి

- డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య



యువతులకు సర్టిఫికెట్లు అందిస్తున్న డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య

అనంతపురం కల్చరల్: యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య అన్నారు. నెహ్రూయువకేంద్రం, యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మూడు రోజులుగా సాగుతున్న 'యూత్ లీడర్‌షిప్, కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం' శనివారం ముగిసింది. ఎన్‌వైకే సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమానికి వాసంతి సాహిత్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆత్మవిశ్వాసం, పట్టుదల ఉంటే ఏదీ అసాధ్యం కాదని తెలిపారు. నెహ్రూ యువకేంద్ర జిల్లా అధికారి సందీప్‌కుమార్, డీడీవో శ్రీనివాసులు, సాయిట్రస్టు విజయ్ సాయి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత భరత్‌కుమార్ మాట్లాడారు. అనంతరం శిక్షణలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందించారు.

నేడు గడప గడపకూ మన ప్రభుత్వం

అనంతపురం క్రైం: నగరంలోని 45, 47వ డివిజన్ల పరిధిలో ఆదివారం ఉదయం 6.30 గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే కార్యాలయం శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. నాల్గోరోడ్డు ఎక్స్‌టెన్షన్ శాంతినగర్ సర్కిల్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న ప్రాంతం నుంచి కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.

రైతులు ఈ కేవైసీ చేయించుకోవాలి

ఆత్మకూరు: మండలంలోని రైతులు పీఎం కిసాన్‌కు సంబంధించి ఆధార్ ఈకేవైసీ చేయించుకోవాలని ఏఈఓ సుజిత, విజయ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ మండలంలోని ఇంకా ఈకేవైసీ చేయించని రైతులకు పీఎం కిసాన్‌కు సంబంధించి నగదు ఖాతాలకు జమ కాదని తెలిపారు. మండల వ్యాప్తంగా 3 వేల మంది వరకు ఉన్నారన్నారు.

చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు



చిన్మయనగర్‌లో చిన్నారులకు టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

రాప్తాడు: రెండేళ్లలోపు ప్రతి చిన్నారికీ వ్యాధి నిరోధక టీకాలు తప్పకుండా వేయాలని ఎంఎల్‌హెచ్‌పీ ప్రసన్న, ఏఎన్‌ఎం చంద్రకళ తెలిపారు. శనివారం స్థానిక సబ్ సెంటర్‌లో చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. వారు మాట్లాడుతూ ప్రతి చిన్నారికీ తల్లిదండ్రులు విధిగా వ్యాక్సిన్ వేయించాలన్నారు. ప్రతి బుధవారం, శనివారం టీకాలు వేస్తామన్నారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు శివలక్ష్మి, నాగేంద్రమ్మ, వీరమ్మ, లక్ష్మి, అంగన్‌వాడీ సహాయకురాలు విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు

అనంతపురం క్రైం: ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని పెట్రోల్ బంక్‌కు ఆనుకొని ఉన్న జీప్లస్–2 భవన నిర్మాణ ఆక్రమణలను టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించారు. శనివారం టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ దుర్గాంజలి బృందం భవన నిర్మాణ పనులు అడ్డుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపడుతున్నారని, రెండో ఫ్లోర్ పైభాగంలో నిర్మాణాన్ని తొలగించడంతో ఫ్లోర్‌లో పెద్ద బొరియ(రంధ్రం) ఏర్పడింది. ఆ సమయంలో నిర్మాణదారుడు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది మధ్య వాగ్వాదం జరిగింది.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం శ్రీకంఠంసర్కిల్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి వనివారం ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్షులు గోపీకృష్ణ ఆధ్వర్యంలో ఎస్పీ ఛాంబర్‌లో క్యాలెండర్ ఆవిష్కరించారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు కష్టపడి పని చేసి ప్రభుత్వానికి గుర్తింపు తీసుకురావాలన్నారు. అనంతరం ఆయన సంఘం నేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రామునాయక్, రమణకుమార్, నగర అధ్యక్షుడు షేక్ రఫీ, ఓబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిల్లల భవిష్యత్‌పై బెంగ లేదు

- ఎమ్మెల్యే 'అనంత'తో అమ్మఒడి లబ్ధిదారులు

అనంతపురం క్రైం:



47వ డివిజన్‌లో సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

'ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి కుటుంబం గడవని పరిస్థితి. పిల్లల చదువు, బాగోగులపై బెంగ ఉండేది. ఇళ్ల పనికి వెళ్తూనే పిల్లల పోషణ చూసుకునేదాన్ని. వైఎస్సార్‌సీపీ అధికారంలోకొచ్చాక సీఎం జగనన్న ప్రవేశపెట్టిన అమ్మఒడి డబ్బులతో నా పిల్లలు అర్చన, చైతన్యలను బాగా చదివిస్తున్నా. పిల్లల భవిష్యత్‌ను చూసుకుంటున్న ప్రభుత్వ మేలును మరువనని' ఆనందమ్మ అనే వితంతువు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డితో ఆనందం పంచుకుంది. అమ్మఒడి లేకుంటే అప్పు చేయాల్సిన పరిస్థితి వచ్చేదని తెలిపింది. అమ్మఒడితో పిల్లల పుస్తకాలు, ఫీజులు చెల్లించడానికి ఉపయోగపడుతోందని గౌసియా, కళ్యాణి, రాగిణి, తదితర లబ్ధిదారులు చెప్పారు. జగనన్న నిర్ణయం చాలా బాగుందన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీ విజయం సాధిస్తుందన్నారు. శనివారం నగరంలోని 47వ డివిజన్‌లో జరిగిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దుర్గాదేవితో కలిసి మూడేళ్ల పాలనలో ప్రభుత్వం చేసిన మేలును లబ్ధిదారులకు వివరించారు. ఉప్పరపల్లి, కొడిమి స్థలాలు కోర్టు కేసుల్లో ఉన్నాయని, త్వరలో అక్కడి లబ్ధిదారులకు మరో ప్రాంతంలో స్థలాలు కేటాయిస్తామన్నారు. సొంత పట్టా ఉన్న వారికి ప్రభుత్వం ఇళ్లు నిర్మించుకునేందుకు రూ.1,80,000 చెల్లిస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

విద్యుత్ స్తంభాలు మార్చండి:
రంగస్వామినగర్‌లో దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను మార్చాలని ఏఈలు నాగరాజు, రవీంద్రలను ఎమ్మెల్యే ఆదేశించారు. కరెంటు వైర్లకు అడ్డంగా ఉన్న చెట్టు కొమ్మలను మాత్రమే తొలగించాలన్నారు. రంగస్వామి నగర్ బోర్డు నుంచి నడిమివంక వరకు రూ.35 లక్షలతో రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు..రోడ్డుకిరువైపులా ముందుకొచ్చిన స్తంభాలను మార్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు.

భోజనం సరిగా లేదు
తమకు అందించే భోజనం సరిగా లేదని శారద హైస్కూల్‌లో 8వ తరగతి విద్యార్థిని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసింది. ప్రశ్నిస్తే నిర్వాహకులు ఇష్టానుసారం మాట్లాడుతున్నారని స్థానిక మహిళ తెలిపింది. అందుకు ఎమ్మెల్యే సంబంధిత వారిపై చర్యలు తీసుకుని భోజనం సక్రమంగా అందించేలా చూస్తామన్నారు. మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, కార్పొరేటర్లు సైఫుల్లాబేగ్, నరసింహులు, టీవీ చంద్రమోహన్ రెడ్డి, డైరెక్టర్లు గౌస్‌బేగ్, గోవిందు, శ్రీనివాసులు, నాయకులు రామచంద్ర, ఆలమూరు శ్రీనివాస్ రెడ్డి, నిమ్మల నాగరాజు, రాధాకృష్ణ, కృష్ణవేణి, సుజాతరెడ్డి పాల్గొన్నారు.

పలువురు ఉద్యోగుల స్థానాల మార్పు

అనంతపురం క్రైం: నగరపాలక సంస్థలో కొందరు ఉద్యోగుల స్థానాలను మార్పు చేస్తూ కమిషనర్ భాగ్యలక్ష్మి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్‌ఐ చంద్రను టౌన్ ప్లానింగ్ జీ–1గా, ఏ–2, ఏ–3 సీనియర్ అసిస్టెంట్‌గా ఉన్న రాజేంద్రప్రసాద్ బాబును ఆర్‌ఐగాను, జీ–1గా ఉన్న జూనియర్ అసిస్టెంట్ మహేష్‌ను ఏ–5, ఏ–6గా, ఆ స్థానంలో ఉన్న ఎం.రాంబాబును బీ–2గాను, బీ–2 స్థానంలో ఉన్న ఎస్ రఘునాథ రెడ్డిని ఏ–2, ఏ–3 స్థానంలోకి మార్చారు.

సమస్యలు పరిష్కరించాలి

అనంతపురం సిటీ: నిరుపేదలకు పక్కా ఇళ్లు మంజూరు చేసి, వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మకు సీపీఎం నాయకులు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రాంభూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు జెడ్పీ చైర్‌పర్సన్‌ను ఆమె చాంబర్‌లో కలసి వినతి పత్రం అందజేశారు.

ఘర్షణ పడడం ప్రభాకర్ చౌదరి నైజం

- మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరిపై ఎమ్మెల్యే అనంత ధ్వజం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం క్రైం: ఘర్షణ పడడం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి నైజమని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అప్పటి ఎంపీ, మేయర్‌తో ఉన్న విభేదాలతో నగరంలో అలజడి సృష్టించాడన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకొచ్చిన తర్వాత తాము చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక కుట్రలు చేస్తున్నాడని అన్నారు. శనివారం కలెక్టరేట్ ఎదుట ఫాదర్ ఫెర్రర్ విగ్రహం ఏర్పాటు విషయంలో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి చేసిన ఆరోపణలపై ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభాకర్‌చౌదరి గత ఎన్నికల్లో ఓడిపోయినప్పటి నుంచి ఏదో ఒక రకంగా ప్రభుత్వంపై బురదజల్లుతున్నాడన్నారు.

సీఎం చొరవతోనే ఫోర్ వే మంజూరు :
2015లో టీడీపీ హయాంలో నేషనల్ హైవే పరిధిలో ఉన్న రహదారిని రాజకీయం చేసి స్టేట్ హైవే లోకి మార్చారని ఎమ్మెల్యే ఆరోపించారు. 2019 తాము అధికారంలోకొచ్చిన తర్వాత జాతీయ రహదారి విస్తరణపై సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కేంద్ర మంత్రి గడ్కరితో మాట్లాడి, మళ్లీ నేషనల్ హైవేలోకి మార్చినట్లు గుర్తు చేశారు. సీఎం చొరవతో బళ్లారి బైపాస్ నుంచి టవర్‌క్లాక్, సప్తగిరి సర్కిల్ మీదుగా పంగల్ రోడ్డు వరకు రూ.313 కోట్లతో బ్రిడ్జ్, ఫోర్ వే మంజూరైందన్నారు. మార్చిలోపు బ్రిడ్జి అందుబాటులోకి తేవాలని చూస్తుంటే ప్రభాకర్ చౌదరి విమర్శలు చేస్తున్నాడన్నారు. తాను ఎంపీగా, ఇప్పటి ఎంపీ తలారి రంగయ్య కమిషనర్‌గా ఉన్న సమయంలో ఎన్‌టీఆర్ మార్గ్ ప్రారంభమైందన్నారు. ఆ పనుల నేపథ్యంలో ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, ఆజాద్, రాజశేఖర్ రెడ్డి, కృష్ణదేవరాయలు, అబ్దుల్ కలాం, పైడి లక్ష్మయ్య, మొత్తం 16 మంది మహనీయుల విగ్రహాలను నేషనల్ హైవే వారు తొలగించి భద్రంగా ఉంచారన్నారు. మరో 15 రోజుల్లో కలెక్టరేట్ ఎదుటే ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం ఏర్పాటు చేస్తారని తెలిసి, ప్రభాకర్ చౌదరి హంగామా చేశాడన్నారు.

రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ
నగరంలోని అంబేడ్కర్ నగర్‌లో శనివారం రూ.38 లక్షలతో నిర్మిస్తున్న రోడ్డు పనులకు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి శనివారం భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తర్వాత నగరం నలుదిక్కులా.. అభివృద్ధి జరిగిందన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రతి సచివాలయానికీ రూ.20 లక్షలు ప్రభుత్వం కేటాయించిందన్నారు. తమ ప్రభుత్వం రూ.1.5 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో మేయర్ వసీం , డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, కమిషనర్ భాగ్యలక్ష్మి, కార్పొరేటర్ సాకే చంద్రలేఖ, నాయకులు సాకే కుళ్లాయస్వామి పాల్గొన్నారు.

లబ్ధిదారులకు అన్ని విధాలా సహకారం



మాట్లాడుతున్న డీఎల్‌డీఓ ఓబులమ్మ

రాప్తాదురూరల్: ఇళ్ల నిర్మాణాల విషయంలో లబ్ధిదారులకు అన్ని విధాలా సహకరిస్తామని డీఎల్‌డీఓ ఓబుళమ్మ, ఎంపీపీ గుజ్జల వరలక్ష్మి, ఎంపీడీఓ బాబాఫక్రుద్దీన్ అన్నారు. శనివారం అనంతపురం రూరల్ మండలం కొడిమి జగనన్నకాలనీ–1,2 లేఔట్స్‌లో 'హౌసింగ్ డే' నిర్వహించారు. లబ్ధిదారులతో అధికారులు మాట్లాడారు. ఎంపీపీ మాట్లాడుతూ జగనన్న కాలనీలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. పేదలందరికీ ఇళ్లు నిర్మించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. జగనన్న కాలనీల్లో అన్ని మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. లబ్ధిదారులు ముందుకొచ్చి ఇళ్ల నిర్మాణాల్లో భాగస్వామ్యం కావాలని కోరారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ అనంతపురం మండల కన్వీనర్ బండి పవన్, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఆంజనేయులు, పీఆర్ జేఈ శ్రీనివాసరెడ్డి, ఏపీఓ నల్లప్ప, పంచాయతీ కార్యదర్శులు, కొడిమి, రాచానపల్లి, పాపంపేట సచివాలయాల ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

పలువురు ప్రొఫెసర్లకు పదోన్నతులు



వీసీ జింకా రంగజనార్దనతో పదోన్నతులు పొందిన ప్రొఫెసర్లు

అనంతపురం: జేఎన్‌టీయూ అనంతపురంలో కెరీర్ అడ్వాన్స్‌డ్ స్కీం (సీఏఎస్) కింద పలువురికి పదోన్నతులు కల్పించారు. పదోన్నతుల ఉత్తర్వులను జేఎన్‌టీయూ అనంతపురం వీసీ జింకా రంగజనార్దన శనివారం అందించారు. అసోసియేట్ ప్రొఫెసర్ల నుంచి ప్రొఫెసర్లుగా ఐదుగురికి పదోన్నతి దక్కింది. 12 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లకు అకడమిక్ గ్రేడ్ పే స్కేల్ పదోన్నతి కల్పించారు. మొత్తం 17 మందికి సీఏఎస్ కింద పదోన్నతి లభించింది. ఇద్దరికి మాత్రం సీఏఎస్ పదోన్నతులు కల్పించకుండా నిలుపుదల చేశారు. రెండు నెలల జాప్యం అనంతరం పదోన్నతులు కల్పించడంతో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. కార్యక్రమంలో రెక్టార్ ప్రొఫెసర్ ఎం.విజయకుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సి.శశిధర్, ఓటీపీఆర్‌ఐ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.దుర్గాప్రసాద్, జేఎన్‌టీయూ అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.సుజాత, పులివెందుల ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎంఎస్. రాజు తదితరులు పాల్గొన్నారు.

బీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం

- బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్



మాట్లాడుతున్న బీసీ సంఘాల నేత రమేష్ గౌడ్

అనంతపురం శ్రీకంఠంసర్కిల్: బీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యమని బీసీ సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎంపిక చేశారు. రమేష్‌గౌడ్ మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులు బీసీల అభ్యున్నతికి పాటుపడాలన్నారు. బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా జిలాన్‌బాషా, జిల్లా కార్యదర్శులుగా శ్రీనివాస్‌బాబు, పాముదిట్టి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా మధు, రాప్తాడు నియోజకవర్గం ఉపాధ్యక్షుడిగా నాగరాజు, నగర ఉపాధ్యక్షుడిగా అశోక్‌కుమార్, నగర కార్యదర్శిగా రాంప్రసాద్, కుద్దూస్ సాహెబ్, ఆరీఫ్, సహాయ కార్యదర్శులుగా సర్వేశ్వరచారులు, బుక్కరాయసముద్రం మండలం ఉపాధ్యక్షుడు మహబూబ్‌బాషాను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జోగి రాజేంద్ర, సంగాల లక్ష్మీనారాయణ, సురేంద్రగౌడ్, జశ్వంత్‌వ్యాస్, చిట్రనాగరాజు, హిమామ్, హుస్సేన్, అంజి, గోసాల బాలకృష్ణ ,తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

అపుస్మా క్యాలెండర్ ఆవిష్కరణ

అనంతపురం: ఏపీ ప్రైవేట్ పాఠశాలల సంఘం (అపుస్మా) నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆర్జేడీ ఎం.వెంకట కృష్ణా రెడ్డి శనివారం ఆవిష్కరించారు. డీఈఓ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అపుస్మా జిల్లా అధ్యక్షుడు కే పుల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి చంద్ర, జిల్లా కోశాధికారి ఇక్బాల్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రఘునాథ రావు, శశిభూషణ్, శ్రీనాథ్, రవి శంకర్ ప్రసాద్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కమనీయం.. తిరు కల్యాణోత్సవం

అనంతపురం కల్చరల్: నగరంలోని సోమనాథ నగర్ కోదండ రామాలయం భక్తులతో కిటకిటలాడింది. శనివారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసకల్యాణం, గోదాదేవి రంగనాథుల కల్యాణం, శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవాలు వేదపండితులు శాస్త్రోక్తంగా జరిపించారు. వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ మాంగళ్యధారణ ఘట్టాన్ని ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల కృష్ణమూర్తి శర్మ, మణూరు నాగరాజశర్మ నేతృత్వంలో నిర్వహించారు. కోదండరాముడికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు జరిపించారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

గుంతకల్లుటౌన్: నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్(నాక్) ఆధ్వర్యంలో అసిస్టెంట్ సర్వేయర్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ కోర్సుల్లో చేరిన నిరుద్యోగులకు మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పీడబ్ల్యూడీ కార్యాలయం వద్దనున్న నాక్ కేంద్రంలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువత 7013858450,7013425587 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

సంప్రదాయం ఉట్టిపడేలా సంబరాలు



అనంతలక్ష్మి ఇంటర్నేషనల్ స్కూల్లో సంబరాలు



శ్రీ చైతన్య పాఠశాలలో పాల్గొన్న విద్యార్థులు

అనంతపురం: అనంతలక్ష్మి ఇంటర్నేషనల్ స్కూల్, శ్రీచైతన్య విద్యాసంస్థల్లో శనివారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. తెలుగు సంస్కృతి , సంప్రదాయాలు ఉట్టిపడేలా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. డూడూ బసవన్నల చేత సన్నాయిరాగం, గంగిరెద్దులతో సీతారాముల కళ్యాణం, తెలుగు దనం ఉట్టిపడేలా కోలాటం, విద్యార్థులు లయబద్ధంగా నృత్యం చేశారు. పిల్లలకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో అనంతలక్ష్మీ విద్యా సంస్థల చైర్మన్ అనంతరాముడు, వైస్ చైర్మన్ రమేష్ , సీఏఓ నరసింహారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ నళిని తదితరులు పాల్గొన్నారు. శ్రీ చైతన్య పాఠశాల (హౌసింగ్ బోర్డు)లో శనివారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సుబ్బా రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నేత్రావతి, డీన్ అరుణ్‌కిరణ్, కోఆర్డినేటర్ తిరుమలేశ్వర్, సబిత, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ దేవీ కృప, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ముసుగు కప్పిన నిఘా

నగరమంతా నిఘానేత్రాలు, పోలీసుల నిత్య పర్యవేక్షణ, అటు ఇటూ వాహన రాకపోకలు.. జన సంచారం ఉండనే ఉంది.. అయినా వరుస దొంగతనాలు యథేచ్ఛగా జరుగుతూనే ఉన్నాయి. నిఘా ముసుగు కప్పిందా.. లేక పోలీసులు నిద్రమత్తులో ఉన్నారా? అని ప్రజలు, వ్యాపారులు, దుకాణదారులు ఆవేదన చెందుతున్నారు.
– అనంతపురం శ్రీకంఠంసర్కిల్:

- వరుస చోరీలతో వ్యాపారుల బెంబేలు
- గత డిసెంబర్ 31న రెండు కార్ డెకార్స్ దుకాణాల్లో చోరీ
- తాజాగా అదే ప్రాంతంలో లారీ హౌసింగ్‌లో అపహరణ
- బాధితులు ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు



కారులో చోరీకి వచ్చిన దొంగలు (ఫైల్)



చోరీ జరిగినట్లు చెప్పున్న బాధితుడు (ఫైల్)

ఇటీవల కాలంలో అనంతపురంలో పలు ప్రాంతాలు దొంగలకు ఆవాసాలుగా మారాయి. కారులో వచ్చి దర్జాగా మూడు కార్ డెకార్స్ దుకాణాల్లో విలువైన సామాన్లు ఎత్తుకెళ్లారు. పొట్టకూటి కోసం పనులు చేసుకునే మెకానిక్‌లకు ఇది పెద్ద తలనొప్పిగా మారింది. శుక్రవారం తెల్లవారుజామున దొంగలు అపహరించుకుపోతున్న దృశ్యాలు సీసీ కెమెరాల్లో స్పష్టంగా కనిపిస్తున్నా.. పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, కనీసం కేసు నమోదు చేయలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- నాల్గో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 44వ జాతీయ రహదారికి ఇరువైపులా ఎక్కువ శాతం మెకానిక్ షెడ్లు, కార్ డెకార్స్, షాపులు, ఇతర షోరూమ్‌లు ఉన్నాయి. ప్రతి షాపు వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నారు. దొంగతనాలు జరిగిన ప్రతి సారీ దుకాణదారులు ఫిర్యాదు చేయడం, పోలీసులు వాటిని పక్కన పడేయడం పరిపాటిగా మారింది. బళ్లారి బైపాస్ నుంచి తపోవనానికి వెళ్లే రహదారి (సర్వీసు రోడ్డు) పక్కన జరిగిన చోరీల జాబితా చాలానే ఉంది.
- రవి పెట్రోల్ బంకు పక్కన ఉన్న కార్ల మెకానిక్ షెడ్‌లో ఇప్పటి దాకా నాలుగు సార్లు చోరీలు జరిగాయి. కారు యజమానుల ఒత్తిడి తాళలేక షెడ్డు యజమాని చోరీ వస్తువుల విలువ రూ.1.50 లక్ష వరకు చెల్లించాల్సి వచ్చింది. దొంగతనంపై పోలీసులకు ఫిర్యాదు చేసి నాలుగు నెలలు గడిచిపోయింది. వారు కనీసం కేసు కూడా నమోదు చేయలేదని బాధితులు అంటున్నారు. వాచ్‌మెన్‌ను నియమించి, దుకాణం చుట్టూ ప్రహరీ నిర్మించుకున్నాడు. అయినా దొంగతనాలు ఆగలేదు. నవంబరు 8న రాత్రి ప్రహరీ దూకి, లోపలికి ప్రవేశించి దొంగతనం చేస్తూ పట్టుబడ్డాడు. దొంగను పట్టించి, ఇలానే చాలా వస్తువులు ఎత్తుకెళ్లారని ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. పట్టుబడిన దొంగ సరెండర్ కాలేదని, అతన్ని మరో చోరీ కేసులో రిమాండ్‌కు పంపామని పోలీసులు బాధితుడికి సమాధానం ఇచ్చారు.
- గతేడాది డిసెంబరు 31న తెల్లవారుజామున రెండు కార్ డెకార్స్ షాపుల్లో దొంగలు పడ్డారు. రూ.1.60 లక్షలు నగదు ఎత్తుకెళ్లారు. కారు తీసుకెళ్లాలని ప్రయత్నించి, కుదరక వదిలేసి వెళ్లారు. ఈ కేసులోనూ ముగ్గురు వ్యాపారుల నుంచి ఫిర్యాదు తీసుకున్న పోలీసులు.. కేసులు నమోదు చేయలేదు. బాధితులు చేసేది లేక ఎస్పీ ఫక్కీరప్పకు ఫోన్‌లో ఫిర్యాదు చేశారు. చోరీ చేసిన దృశ్యాలను మొబైల్‌లో పంపితే, మరుసటి రోజున పోలీసులు కేసు నమోదు చేశారు.
- శుక్రవారం తెల్లవారుజామున రఫి ఇంజినీరింగ్ వర్క్స్ దుకాణం వద్ద నలుగురు వ్యక్తులు ఆటోలో లారీలకు సంబంధించిన పరికరాలు (అతి బరువైన) ఎత్తుకెళ్లారు. ఈ దృశ్యాలు సీసీ కెమెరాల్లో నిక్షిప్తమయ్యాయి. ఆధారాలతో సహా పోలీసులకు ఫిర్యాదు చేస్తే 'వాచ్‌మెన్‌ను పెట్టుకోండి.. ఇలా చోరీ జరిగిన ప్రతిసారీ ఫిర్యాదు చేస్తే ఎలా? 'అంటూ నిర్లక్ష్యంగా మాట్లాడారని బాధితులు ఆవేదన చెందారు. పరికరాల విలువ సంబంధిత యజమానులకు చెల్లించలేక బాధితులు అవస్థలు పడుతున్నారు.
- బళ్లారి బైపాస్ చౌరస్తాలో ఎడమ వైపు ఉన్న మనోహరరెడ్డి అనే వ్యక్తి దుకాణంలో ఈ తరహా చోరీ జరిగింది. దుకాణంలో నిండుగా సరుకులు తెచ్చిపెట్టుకున్న మరుసటి రోజే దొంగలు పడి విలువైన సిగరెట్ బండిళ్లు, కొంత నగదు ఎత్తుకెళ్లారు. వ్యాపారి ఫిర్యాదు చేసి నాలుగు నెలలైనా ఎలాంటి స్పందనా కనిపించలేదు.
- బళ్లారి బైపాస్ పరిధిలోని నాయుడు హోటల్ ముందున్న చిన్న అంగట్లో నాలుగు సార్లు చోరీలు జరిగాయి. సుమారు రూ.30 వేలకు పైగా విలువజేసే సిగరెట్లు ఎత్తుకెళ్లారు. ఈ దుకాణానికి పక్కనే ఉన్న ఒన్నూరు అనే చిరు వ్యాపారి దుకాణంలోనూ పలు మార్లు చోరీలు జరిగాయి.


ఉత్సవాల నిర్వహణకు కొటేషన్ల ఆహ్వానం

గుంతకల్లు రూరల్: ప్రముఖ శైవ క్షేత్రం బుగ్గ సంగమేశ్వర ఆలయంలో అత్యంత వైభవంగా జరిగే మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో చేపట్టే వివిధ రకాల పనులకు కొటేషన్లను ఆహ్వానిస్తున్నట్లు ఆలయ ఈఓ కృష్ణయ్య శనివారం ఓ ప్రకటనలో కోరారు. ఫిబ్రవరి 18 నుంచి 20వ తేదీ వరకూ ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాల నేపథ్యంలో చలువ పందిళ్లు, షామియానాలు, వంట సరుకులు, కూరగాయల సరఫరా, ఆలయానికి సున్నపు పూత, క్యూలైన్ ఏర్పాటు, వంట మాస్టర్, లైటింగ్ డెకరేషన్, పూల డెకరేషన్ ఏర్పాటుకు కొటేషన్లు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 19లోపు ఈఓ కార్యాలయంలో కొటేషన్లను అందజేయాలని సూచించారు.

పేరూరు కాజ్‌వే పనులు వేగవంతం చేయండి

రామగిరి: మండలంలోని పేరూరులో రెండు నెలలక్రితం తెగిన కాజ్‌వే పనులను వెంటనే పూర్తి చేయాలని ఆర్‌అండ్‌బీ డీఈ వెంకటసుబ్బయ్య ఆదేశించారు. అప్పర్‌పెన్నార్ ప్రాజెక్ట్ (పేరూరు డ్యాం) కింద కళ్యాణదుర్గం– పావగడ వెళ్లే దారిలో భారీ వర్షాలకు కాజ్‌వే తెగిపోయింది. దీంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శనివారం కాజ్‌వేను ఆయన పరిశీలించారు. రూ.1.95 కోట్లతో మరమ్మతు పనులు చేపట్టనున్నారు. పనులు త్వరితగతిన చేపట్టాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను డీఈ ఆదేశించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
అనంతపురము డివిజన్
9912220719, 9912220732, 9912220724, 9010223702, 9010567770, 9010588846, 9912220727



ఆస్ట్రేలియన్ ఓపెన్‌కు అల్‌కరాజ్ దూరం

సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆస్ట్రేలియన్ ఓపెన్‌నుంచి వరల్డ్ నంబర్‌వన్, స్పెయిన్‌కు చెందిన కార్లోస్ అల్‌కరాజ్ తప్పుకున్నాడు. గత కొంత కాలంగా కుడి కాలి గాయంతో బాధపడుతున్న అతను సరైన సమయంలో కోలుకోకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించాడు. గత ఏడాది సెప్టెంబర్ 12న అల్‌కరాజ్ ఏటీపీ చరిత్రలో అతి పిన్న వయసులో వరల్డ్ నంబర్‌వన్‌గా నిలిచాడు. అల్‌కరాజ్ దూరం కావడంతో డిఫెండింగ్ చాంపియన్ రాఫెల్ నాదల్ ఈ టోర్నీలో టాప్ సీడ్‌గా బరిలోకి దిగనున్నాడు.

పంత్ మోకాలికి శస్త్ర చికిత్స

కారు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న భారత క్రికెటర్ రిషభ్ పంత్‌కు ముంబైలో మోకాలి శస్త్రచికిత్స జరిగింది. డాక్టర్ దిన్షా పర్దీవాలా శుక్రవారం ఈ సర్జరీని నిర్వహించారని... ప్రస్తుతం పంత్ అబ్జర్వేషన్‌లో ఉన్నట్లు బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. అతని రీహాబిలిటేషన్ పూర్తి అయ్యే వరకు పర్దీవాలా తగిన సూచనలు ఇస్తారని, వాటిని బీసీసీఐ డాక్టర్ల పర్యవేక్షణలో అమలు చేస్తారని బోర్డు అధికారి చెప్పారు.



మండే సూర్యుడు...

సూర్యకుమార్ 51 బంతుల్లో 7 ఫోర్లు, 9 సిక్సర్లతో 112 నాటౌట్

- చివరి టి20లో 91 పరుగులతో శ్రీలంకపై భారత్ ఘనవిజయం
- 2–1తో సిరీస్ వశం

రాజ్‌కోట్: సూర్యకుమార్ యాదవ్ విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆఖరి మ్యాచ్‌లో శ్రీలంక కొట్టుకుపోయింది. టీమిండియా 91 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2–1తో కైవసం చేసుకుంది. టాస్ నెగ్గిన భారత్ మొదట 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 228 పరుగుల భారీస్కోరు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' సూర్యకుమార్ (51 బంతుల్లో 112 నాటౌట్; 7 ఫోర్లు, 9 సిక్సర్లు) అజేయ సెంచరీ సాధించాడు. రాహుల్ త్రిపాఠి (16 బంతుల్లో 35; 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) మెరిశాడు. అనంతరం శ్రీలంక 16.4 ఓవర్లలో 137 పరుగులకే కుప్పకూలింది. కుశాల్ మెండిస్ (23), షనక (23) టాప్ స్కోరర్లు.

సూర్య ది గ్రేట్ ఇన్నింగ్స్

నాలుగో బంతికి ఇషాన్ కిషన్ (1) వికెట్ తీసిన లంకకు ఆ ఆనందం ఎంతో సేపు నిలవలేదు. కెరీర్‌లో రెండో మ్యాచ్ ఆడుతున్న రాహుల్ త్రిపాఠి మెరుపు బ్యాటింగ్‌తో చెలరేగగా, శుబ్‌మన్ గిల్ (36 బంతుల్లో 46; 2 ఫోర్లు, 3 సిక్సర్లు) మొదటి 9 బంతుల్లో సింగిల్ కూడా తీయలేకపోయాడు! తీక్షణ ఐదో ఓవర్లో 3 బౌండరీలు బాదిన త్రిపాఠి... కరుణరత్నే ఆరో ఓవర్లో వరుసగా రెండు సిక్సర్లు కొట్టాడు. అదే ఊపులో థర్డ్‌మ్యాన్ దిశగా షాట్ ఆడబోయి మదుషంక చేతికి చిక్కాడు. 'పవర్ ప్లే' ఆఖరి బంతికి సూర్య క్రీజులోకి వచ్చాడు. 6 ఓవర్ల పవర్ ప్లేనే అయిపోయింది. మిగతా 14 ఓవర్ల పవర్ స్ట్రోక్స్ ఎలావుం టాయో 'స్కై' చూపెట్టాడు.



సూర్యకుమార్

కవర్ డ్రైవ్, ర్యాంప్ షాట్లతో టచ్‌లోకి వచ్చిన సూర్యకుమార్ స్కోరు బోర్డును ఆద్యంతం పరుగు పెట్టించాడు. స్పిన్, పేస్, గూగ్లీ ఇలా ఏ బంతి వేసిన తన శైలి షాట్లతో చెలరేగిపోయాడు. పేస్‌తో ముఖం మీదికి వచ్చే బంతుల్ని విడిచి పెట్టలేదు. అదే పనిగా ర్యాంప్ షాట్లతో సిక్స్‌లు, ఫోర్లుగా దంచేస్తూ 26 బంతుల్లోనే ఫిఫ్టీని అవలీలగా పూర్తి చేసుకున్నాడు. అతని షాట్లకు ఆకాశమే హద్దయ్యింది. ఫుట్ టాస్ బంతుల్ని, యార్కర్ డెలివరీల్ని మంచినీళ్ల ప్రాయంలా బౌండరీలకు తరలించాడు. ఎలా వేసినా దంచేశాడు. అతని ధాటికి మదుషంక 13వ ఓవర్లో 18 పరుగులు రాగా... తీక్షణ మరుసటి ఓవర్లో 2, 4, 6, 6, 1లతో సూర్య వేగం ఇంకాస్త పెంచాడు. ఆఖరి బంతిని ఆడిన గిల్ బౌండరీ కొట్టడంతో ఆ ఓవర్లో 23 పరుగులొచ్చాయి. కేవలం ఈ రెండు ఓవర్లలోనే భారత్ 113/2 నుంచి 154/2కు చేరింది. హసరంగ 15వ ఓవర్లో గిల్ క్లీన్‌బౌల్డయ్యాడు. కెప్టెన్ హార్దిక్ పాండ్యా (4), దీపక్ హుడా (4) స్వల్ప వ్యవధిలోనే నిష్క్రమించినా... సూర్య బాదుడుకు అదేమంతా ప్రభావమే చూపలేదు. ఆఖర్లో జతయిన అక్షర్ పటేల్ (9 బంతుల్లో 21 నాటౌట్; 4 ఫోర్లు) చకచకా బౌండరీలు బాదాడు.

18వ ఓవర్ చివరి బంతికి భారత్ స్కోరు 200కు చేరగా, 19వ ఓవర్ తొలి బంతికి సూర్యకుమార్ (45 బంతుల్లో; 6 ఫోర్లు, 8 సిక్సర్లు) సెంచరీ పూర్తయ్యింది. పొట్టి ఫార్మాట్‌లో అతనికిది మూడో సెంచరీ కావడం విశేషం.

లంక గిలగిల

భారీ లక్ష్యం చూడగానే శ్రీలంక బ్యాటర్స్ బెదిరినట్లున్నారు. క్రీజులోకి 11 మంది దిగినా... అందులో ఏ ఒక్కరు కనీసం పాతిక పరుగులైనా చేయలేకపోయారు. గత మ్యాచ్‌లో విమర్శలపాలైన భారత బౌలింగ్ ఒక్కసారిగా దెబ్బతిన్న పులిలా పంజా విసిరింది. నిసాంక (15; 3 ఫోర్లు), అవిష్క ఫెర్నాండో (1), ధనంజయ (14 బంతుల్లో 22; 2 ఫోర్లు, 1 సిక్స్), అసలంక (14 బంతుల్లో 19; 2 ఫోర్లు, 1 సిక్స్) కెప్టెన్ షనక, హసరంగ (9) ఎవరు వచ్చినా ఆడింది కాసేపే! భారీ లక్ష్యానికి తగ్గ భాగస్వామ్యం ఒక్కటంటే ఒక్కటైన నిలబడకుండా బౌలర్లు సమష్టిగా దెబ్బతీశారు. దీంతో కనీసం 17 ఓవర్లయినా పూర్తిగా ఆడలేక ఆలౌటైంది.



స్కోరు వివరాలు

భారత్ ఇన్నింగ్స్: ఇషాన్ (సి) ధనంజయ (బి) మదుషంక 1; గిల్ (బి) హసరంగ 46; త్రిపాఠి (సి) మదుషంక (బి) కరుణరత్నే 35; సూర్యకుమార్ నాటౌట్ 112; హార్దిక్ (సి) ధనంజయ (బి) రజిత 4; హుడా (సి) హసరంగ (బి) మదుషంక 4; అక్షర్ నాటౌట్ 21; ఎక్స్‌ట్రాలు 5; **మొత్తం (20 ఓవర్లలో 5 వికెట్లకు) 228. వికెట్ల పతనం:** 1-3, 2-52, 3-163, 4-174, 5-189. **బౌలింగ్:** మదుషంక 4-0-55-2, రజిత 4-1-35-1, తీక్షణ 4-0-48-0, కరుణరత్నే 4-0-52-1, హసరంగ 4-0-36-1.

శ్రీలంక ఇన్నింగ్స్: నిసాంక (సి) మావి (బి) అర్ష్‌దీప్ 15; మెండిస్ (సి) ఉమ్రాన్ (బి) అక్షర్ 23; ఫెర్నాండో (సి) అర్ష్‌దీప్ (బి) పాండ్యా 1; ధనంజయ (సి) గిల్ (బి) చహల్ 22; అసలంక (సి) మావి (బి) చహల్ 19; షనక (సి) అక్షర్ (బి) అర్ష్‌దీప్ 23; హసరంగ (సి) హుడా (బి) ఉమ్రాన్ 9; కరుణరత్నే (ఎల్బీ) (బి) పాండ్యా 0; తీక్షణ (బి) ఉమ్రాన్ 2; రజిత నాటౌట్ 9; మదుషంక (బి) అర్ష్‌దీప్ 1; ఎక్స్‌ట్రాలు 13; **మొత్తం (16.4 ఓవర్లలో ఆలౌట్) 137. వికెట్ల పతనం:** 1-44, 2-44, 3-51, 4-84, 5-96, 6-107, 7-123, 8-127, 9-135, 10-137. **బౌలింగ్:** పాండ్యా 4-0-30-2, అర్ష్‌దీప్ 2.4-0-20-3, శివమ్ మావి 1-0-6-0, అక్షర్ 3-0-19-1, ఉమ్రాన్ 3-0-31-2, చహల్ 3-0-30-2.

చేతన్ శర్మకే మళ్లీ చైర్మన్ పదవి

భారత క్రికెట్ సీనియర్ సెలక్షన్ కమిటీని ప్రకటించిన బీసీసీఐ

18 నవంబర్ 2022...పనితీరు బాగా లేదంటూ చేతన్ శర్మ నాయకత్వంలోని సెలక్షన్ కమిటీని రద్దు చేసి కొత్తగా దరఖాస్తులు కోరిన బీసీసీఐ...

7 జనవరి 2023... సెలక్టర్లలో ఒకడిగా ఎంపిక కావడమే కాదు... కమిటీ చైర్మన్‌గా చేతన్ శర్మ పునర్నియామకం...



ముంబై: భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఐదుగురు సభ్యుల కొత్త సీనియర్ సెలక్షన్ కమిటీని ప్రకటించింది. చేతన్ శర్మ (నార్త్‌జోన్) చైర్మన్‌గా వ్యవహరించే ఈ కమిటీలో సలీల్ అంకోలా (వెస్ట్), సుబ్రతో బెనర్జీ (ఈస్ట్), శివ్ సుందర్ దాస్ (సెంట్రల్), ఎస్.శరత్ (సౌత్‌జోన్) సభ్యులుగా ఉంటారు. టి20 ప్రపంచకప్‌లో భారత జట్టు వైఫల్యం అనంతరం బోర్డు రద్దు చేసిన కమిటీకి చైర్మన్‌గా వ్యవహరించిన చేతన్ శర్మనే మరోసారి చైర్మన్ కావడం విశేషం. అయితే పేరుకు కమిటీ రద్దయినా...ఇదే బృందం న్యూజిలాండ్, బంగ్లాదేశ్ పర్యటనలకు, తాజాగా శ్రీలంకతో జరుగుతున్న సిరీస్‌కు కూడా జట్లను ఎంపిక చేసింది. టీమ్ పేలవ ప్రదర్శనపై జరిగిన సమీక్షా సమావేశంలో కూడా చేతన్ శర్మ పాల్గొన్నాడు.

ఎంపిక జరిగిందిలా...

సెలక్టర్ పదవి కోసం సుమారు 600 దరఖాస్తులు వచ్చినట్లు బీసీసీఐ ప్రకటించింది. అశోక్ మల్హోత్రా, జతిన్ పరాంజపే, సులక్షణా నాయక్ సభ్యులుగా ఉన్న బోర్డు క్రికెట్ అడ్వైజరీ కమిటీ ఇందులో అర్హతలు ఉన్న 11 మందిని షార్ట్ లిస్ట్ చేసి జనవరి 1 నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించింది. చైర్మన్‌గా గరిష్టంగా ఏడాదికి రూ. 1 కోటి వేతనం కావడంతో... ఇంతకంటే ఎక్కువగా ఆర్జిస్తున్న పలువురు మాజీ అగ్రశ్రేణి క్రికెటర్లు సెలక్టర్ కావడానికి ఇష్టపడటం లేదు.

అనుభవమిదీ...

చేతన్ భారత తరఫున 23 టెస్టులు, 65 వన్డేలు ఆడి 128 వికెట్లు పడగొట్టగా, సలీల్ అంకోలా 1 టెస్టు, 20 వన్డేలు ఆడి 15 వికెట్లు తీశాడు. 23 టెస్టులు, 4 వన్డేలు ఆడి 1375 పరుగులు చేసిన శివ్ సుందర్ దాస్ నేపథ్యం ఒడిషానే అయినా కెరీర్ చివర్లో విదర్భకు ఆడటంతో సెంట్రల్‌జోన్‌నుంచి అతని పేరును పరిగణలోకి తీసుకున్నారు. సుబ్రతో బెనర్జీ 1 టెస్టు, 6 వన్డేలు ఆడి 8 వికెట్లు పడగొట్టాడు. ఎస్.శరత్ ఒక్కడే అంతర్జాతీయ క్రికెట్ ఆడలేదు. అయితే దేశవాళీలో 139 మ్యాచ్‌ల ఘనమైన అనుభవంతో పాటు ఇటీవలి వరకు జూనియర్ సెలక్షన్ కమిటీ చైర్మన్‌గా పని చేయడం కూడా కలిసొచ్చింది.

టాటా ఓపెన్ విజేత గ్రీక్‌స్పూర్



పుణే: భారత్‌లో నిర్వహించే ఏకైక ఏటీపీ టోర్నీ టాటా ఓపెన్ మహారాష్ట్ర (ఏటీపీ 250) శనివారం ముగిసింది. సింగిల్స్‌లో నెదర్లాండ్స్ ఆటగాడు గ్రీక్‌స్పూర్ విజేతగా నిలిచాడు. ఫైనల్లో గ్రీక్‌స్పూర్ 4-6, 7-5, 6-3 స్కోరుతో బెంజమిన్ బోన్జి (ఫ్రాన్స్)ను ఓడించాడు. 2 గంటల 16 నిమిషాల పాటు సాగిన ఈ పోరులో తొలి సెట్‌ను కోల్పోయినా...పట్టుదలతో ఆడిన 26 ఏళ్ల గ్రీక్‌స్పూర్ తన కెరీర్‌లో తొలి ఏటీపీ టైటిల్ సొంతం చేసుకోవడం విశేషం. మరో వైపు డబుల్స్‌లో భారత జోడి శ్రీరామ్ బాలాజీ – జీవన్ నెడుంజెళియన్ రన్నరప్‌గా నిలిచింది. ఫైనల్లో సాండర్ గిల్ – జొరాన్ వీగన్ (బెల్జియం) ద్వయం 6-4, 6-4తో శ్రీరామ్–జీవన్‌లపై విజయం సాధించింది.

దక్షిణాఫ్రికా 149/6

సిడ్నీ: ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్‌లో దక్షిణాఫ్రికా పేలవ బ్యాటింగ్ ప్రదర్శన కొనసాగింది. మూడో టెస్టు నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి సఫారీ టీమ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 149 పరుగులకే 6 వికెట్లు కోల్పోయింది. ఖాయా జోండో (39), తెంబా బవుమా (35) మాత్రమే ఫర్వాలేదనిపించారు. ఇప్పటికీ దక్షిణాఫ్రికా మరో 326 పరుగులు వెనుకబడి ఉంది. అయితే ఆసీస్ ఆధిపత్యం కనిపిస్తున్నా...టెస్టు 'డ్రా'గానే ముగియవచ్చు! చివరి రోజు ఆదివారం గరిష్టంగా వేయగలిగే 98 ఓవర్లలో మిగిలిన 14 దక్షిణాఫ్రికా వికెట్లను తీయడం ఆసీస్‌కు అంత సులువు కాదు. అంతకు ముందు వాన కారణంగా లంచ్ వరకు కూడా ఒక్క బంతీ పడలేదు. దాంతో ఓవర్‌నైట్ స్కోరు 475/4 వద్దనే తొలి ఇన్నింగ్స్‌ను ఆసీస్ డిక్లేర్ చేసింది. ఫలితంగా 195 పరుగులతో ఉస్మాన్ ఖాజా నాటౌట్‌గా నిలిచాడు. ఫ్రాంక్‌వారెల్ (197 నాటౌట్), సచిన్ (194 నాటౌట్) తర్వాత కెప్టెన్ ఇన్నింగ్స్ డిక్లేరేషన్‌తో 190ల్లో ఆగిపోయిన మూడో ఆటగాడిగా ఖాజా నిలిచాడు.

సినిమా



● పొన్నియిన్ సెల్వన్



● ఆర్ఆర్ఆర్

ఏషియన్ ఫిల్మ్ అవార్డుల్లో రెండు భారతీయ చిత్రాలు

● పొన్నియిన్ సెల్వన్‌కు ఆరు ● ఆర్ఆర్ఆర్‌కు రెండు

పదహారవ ఏషియన్ ఫిల్మ్ అవార్డ్స్‌కు సంబంధించిన నామినేషన్స్ శనివారం వెల్లడయ్యాయి. ఈ అవార్డుల్లో రెండు భారతీయ చిత్రాలు 'పొన్నియిన్ సెల్వన్ 1', 'ఆర్ఆర్ఆర్'కి నామినేషన్స్ దక్కాయి. మణిరత్నం దర్శకత్వం వహించిన 'పొన్నియిన్ సెల్వన్ 1' ఆరు విభాగాల్లో (బెస్ట్ ఫిల్మ్, బెస్ట్ ఒరిజినల్ మ్యూజిక్, బెస్ట్ ప్రొడక్షన్ డిజైన్, బెస్ట్ ఎడిటింగ్, బెస్ట్ సినిమాటోగ్రఫీ, బెస్ట్ కాస్ట్యూమ్ డిజైన్) నామినేషన్స్ దక్కించుకుంది. విక్రమ్, 'జయం' రవి, కార్తీ, ఐశ్వర్యా రాయ్, త్రిష తదితరులు ముఖ్య తారలుగా ఈ సినిమా రెండు భాగాలుగా రూపొందింది. తొలి భాగం గత ఏడాది సెప్టెంబరు 30న విడుదలై, దాదాపు 500 కోట్ల గ్రాస్‌ను వసూలు చేసి బాక్సాఫీస్ రికార్డును సృష్టించింది. కాగా రెండో భాగం 'పొన్నియిన్ సెల్వన్ 2' ఈ ఏడాది ఏప్రిల్ 28న రిలీజ్ కానుంది. ఇక గత ఏడాది సంచలన విజయం సాధించిన 'ఆర్ఆర్ఆర్' సినిమా రెండు విభాగాల్లో (బెస్ట్ విజువల్ ఎఫెక్ట్స్, బెస్ట్ సౌండ్) నామినేషన్ దక్కించుకుంది. ఎన్టీఆర్, రామ్‌చరణ్ హీరోలుగా రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా 2022 మార్చి 25న విడుదలై బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు రూ. 1300 కోట్ల గ్రాస్‌ను వసూలు చేసిందీ చిత్రం. ఇక ఈ 16వ ఏషియన్ ఫిల్మ్ అవార్డ్స్‌లో నామినేషన్ దక్కించుకున్నవారు అవార్డులూ అందుకుంటారా? అనేది మార్చి 12న తెలుస్తుంది. ఎందుకంటే ఆ రోజు హాంకాంగ్‌లో ఈ అవార్డుల వేడుక జరగనుంది.

బాఫ్టా లాంగ్ లిస్ట్‌లో ఆర్ఆర్ఆర్

95వ ఆస్కార్ అవార్డుల షార్ట్ లిస్ట్ (నాటు నాటు పాట), గోల్డెన్ గ్లోబ్ నామినేషన్స్.. ఇలా ఇప్పటికే పలు అంతర్జాతీయ వేదికలపై సత్తా చాటిన 'ఆర్ఆర్ఆర్' చిత్రం మరో ఘనతను సాధించింది. 2023 బాఫ్టా (బ్రిటిష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్) లాంగ్ లిస్ట్‌లో చోటు దక్కించుకుంది. నాన్ ఇంగ్లిష్ విభాగంలో 'ఆర్ఆర్ఆర్'కు చోటు దక్కింది. ఇదే విభాగంలో సౌత్ కొరియన్ ఫిల్మ్ 'డెసిషన్ టు లీవ్' ఉంది. ఇక ఈ బాఫ్టా లాంగ్ లిస్ట్ డాక్యుమెంటరీ జాబితాలో ఇండియాకు చెందిన 'ఆల్ దట్ బ్రీత్స్' కూడా ఉంది. ఈ ఏడాది జనవరి 19న బాఫ్టా నామినేషన్స్ రానున్నాయి. ఫిబ్రవరి 19న అవార్డుల ప్రదానం జరుగుతుంది. మరి... లాంగ్ లిస్ట్‌లో ఉన్న చిత్రాలు నామినేషన్ దక్కించుకుని, అవార్డూ దక్కించుకుంటాయా అనేది చూడాలి.

సౌత్ కొరియన్ మూవీకి 10 నామినేషన్లు

16వ ఏషియన్ ఫిల్మ్ అవార్డ్స్‌లో సౌత్ కొరియన్ థ్రిల్లర్ 'డెసిషన్ టు లీవ్' చిత్రం 10 విభాగాల్లో (బెస్ట్ ఫిల్మ్, బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ యాక్టర్, బెస్ట్ యాక్ట్రస్, బెస్ట్ సినిమాటోగ్రఫీ, బెస్ట్ ఎడిటింగ్, బెస్ట్ ఒరిజినల్ మ్యూజిక్, బెస్ట్ ప్రొడక్షన్ డిజైన్, బెస్ట్ సౌండ్) నామినేషన్స్ దక్కించుకుంది. ఇదే సినిమా 95వ ఆస్కార్ అవార్డుల్లో ఇంటర్‌నేషనల్ ఫీచర్ ఫిల్మ్ కేటగిరీలో షార్ట్ లిస్ట్ కావడం మరో విశేషం. అంతే కాదు.. ఈ ఏడాది కేన్స్ చిత్రోత్సవాల్లో బెస్ట్ డైరెక్టర్ అవార్డును ఈ చిత్రదర్శకుడు పార్క్ చాన్ వూక్ అందుకున్నారు.

అయ్యో ఏంటో ...

సంతోష్ శోభన్, ప్రియా భవానీ శంకర్ జంటగా అనిల్ కుమార్ ఆళ్ల దర్శకత్వం వహించిన చిత్రం 'కళ్యాణం కమనీయం'. యూవీ కాన్సెప్ట్స్ సంస్థ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 14న విడుదలవుతోంది. శ్రవణ్ భరద్వాజ్ సంగీతం అందించిన ఈ చిత్రంలోని 'అయ్యో ఏంటో నాకు' అనే లిరికల్ పాటను శనివారం విడుదల చేశారు. ఈ పాటకు కృష్ణకాంత్ సాహిత్యం అందించగా, స్వీకర్ అగస్తి పాడారు. ''పెళ్లి నేపథ్యంలో సాగే ఆహ్లాదకర కథతో నూతన దర్శకుడు అనిల్ కుమార్ ఈ చిత్రం రూపొందించారు. సంక్రాంతి పండగకి వస్తున్న మా చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుంది'' అని చిత్రయూనిట్ పేర్కొంది.




● సంతోష్

ఆ ఇద్దరిలా నేనూ సపోర్ట్ లేకుండా వచ్చా!

– దర్శకుడు బాబీ

"చిరంజీవిగారి జడ్జిమెంట్ పక్కాగా ఉంటుంది. 153 సినిమాలు చేసిన అనుభవం ఆయనది. అలాంటి చిరంజీవిగారు నేను చేసిన 'వాల్తేరు వీరయ్య' ఫైనల్ కాపీ చూస్తున్నారన్నప్పుడు రెండు రాత్రులు నిద్రపట్టలేదు. సినిమా చూశాక చిరంజీవిగారు నన్ను హత్తుకుని 'బ్లాక్ బస్టర్ కొడుతున్నాం బాబీ' అన్నారు.. ఆ మాటతో గర్వంగా ఫీలయ్యాను" అని డైరెక్టర్ బాబీ కొల్లి (కేఎస్ రవీంద్ర) అన్నారు. చిరంజీవి, శ్రుతీహాసన్ జంటగా రవితేజ కీలక పాత్రలో నటించిన చిత్రం 'వాల్తేరు వీరయ్య'. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 13న రిలీజ్ కానున్న సందర్భంగా బాబీ చెప్పిన విశేషాలు.



● చిరంజీవిగారికి ఒక ఫ్యాన్ బాయ్‌గా 2003లో నా ప్రయాణం మొదలైంది. ఆయన సినిమాలో ఏదో ఒక విభాగంలో పని చేయాలనే కల ఉండేది. అలాంటిది మెగాస్టార్‌ని నేను డైరెక్ట్ చేసిన 'వాల్తేరు వీరయ్య' విడుదలవుతుండటం నా జీవితంలో స్పెషల్ మూమెంట్. ప్రెస్‌మీట్‌లో చిరంజీవిగారు నన్ను కౌగలించుకొని ముద్దు పెట్టుకున్న ఫోటోని ఫ్రేమ్ కట్టించుకుని ఇంట్లో, ఆఫీసులో పెట్టుకున్నా. ● 'వాల్తేరు వీరయ్య' కథని లాక్‌డౌన్‌కి ముందు చిరంజీవిగారికి చెప్పాను. అయితే లాక్‌డౌన్‌లో ప్రేక్షకులు ఓటీటీకి, డిఫరెంట్ కంటెంట్‌కి అలవాటు పడ్డారు. ఈ క్రమంలో అందర్నీ అలరించే కథ చెప్పాలని దృష్టి పెట్టాం.. ఆ ఆలోచనల నుంచి రవితేజగారి పాత్ర పుట్టింది. ఇద్దరి పాత్రలని సమానంగా డిజైన్ చేశాను. బీ, సీ సెంటర్ ఆడియన్స్‌తో పాటు మల్టీప్లెక్స్ ప్రేక్షకులని కూడా అలరించే అన్ని వాణిజ్య అంశాలు ఈ సినిమాలో ఉన్నాయి. ● చిరంజీవిగారు హిట్‌కి పొంగిపోరు.. ఫ్లాప్‌కి నిరుత్సాహపడరు. రవితేజగారూ అంతే. ఏ సినిమాకైనా ఇద్దరూ ప్రాణం పెట్టి చేస్తారు. ఎలాంటి నేపథ్యం లేకుండా స్వయంకృషితో ఎదిగిన చిరంజీవి, రవితేజగార్లలా నేను కూడా ఏ సపోర్ట్ లేకుండా ఇండస్ట్రీకి వచ్చాను. వాళ్లిద్దరితో సినిమా చేయడం నా అదృష్టం. ● సంక్రాంతికి పోటీ ఉంటుంది.. వేరే నిర్మాతలు అయితే ఒత్తిడి ఉండొచ్చేమో? అయితే నవీన్, రవిగార్లు కావడంతో ఒత్తిడి లేదు. 'వాల్తేరు వీరయ్య, వీరసింహారెడ్డి' చిత్రాలకు నిర్మాతలు ఒక్కరే కాబట్టి రెండు సినిమాలూ బాగుండాలని పాజిటివ్‌గా ఎదురు చూస్తున్నాం. గోపీచంద్ డైరెక్టర్‌గా, నేను రచయితగా ఇద్దరం చాలా కాలం ప్రయాణం చేశాం. మేమిద్దరం ఒకే బ్యానర్‌లో రెండు చిత్రాలతో సంక్రాంతికి రావడం హ్యాపీగా ఉంది. ఒకరికొకరం ఆల్ ది బెస్ట్ చెప్పుకున్నాం. ● చిరంజీవిగారిని అభిమానించే ఫ్యాన్స్ రవితేజగారిని కూడా అభిమానిస్తారు. చిరంజీవిగారి స్ఫూర్తితో ఈ స్థాయికి ఎదిగానని రవితేజగారు ఎన్నో సార్లు చెప్పారు. సైడ్ క్యారెక్టర్స్ చేసుకునే రవితేజగారు స్టార్ హీరోగా ఎదగడం చిరంజీవిగారికి కూడా ఆనందమే. ఇద్దరికీ హిందీలో మంచి మార్కెట్ ఉంది కాబట్టే ఈ చిత్రాన్ని బాలీవుడ్‌లోనూ రిలీజ్ చేస్తున్నాం.

త్రిష కాదు.. కాజల్?

అజిత్ అరవైరెండో సినిమాలో కథానాయిక ఎవరు? కొన్ని రోజులుగా చెన్నై కోడంబాక్కమ్‌లో జరుగుతున్న చర్చ ఇది. ముందుగా నయనతార పేరు వినిపించింది. ఆ తర్వాత త్రిష పేరు తెరపైకి వచ్చింది. ఇప్పుడు కాజల్ అగర్వాల్ పేరు ప్రచారంలోకి వచ్చింది. అజిత్ 62వ చిత్రానికి విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహించనున్నారు. ఇందులో అజిత్ సరసన హీరోయిన్, విఘ్నేష్ భార్య నయనతార నటిస్తారనే ప్రచారం జరిగింది. కారణాలు బయటకు రాలేదు కానీ నయనతార నటించడంలేదట. ఆ తర్వాత త్రిషను సంప్రదించాలనుకున్నారని సమాచారం. అయితే త్రిష కూడా కాదట. కాజల్ అగర్వాల్‌ని ఫైనలైజ్ చేసే ఆలోచనలో యూనిట్ ఉందని సమాచారం. తల్లయ్యాక కాజల్ కొంత బ్రేక్ తీసుకుని, ఇప్పుడు మళ్లీ షూటింగ్స్ చేయడానికి రెడీ అయ్యారు. ప్రస్తుతం కమల్‌హాసన్‌తో ఆమె 'ఇండియన్ 2' చేస్తున్నారు. ఇక గతంలో అజిత్ సరసన కాజల్ 'వివేకం' (2017)లో నటించారు. సో.. మరోసారి ఈ జోడీ కుదురుతుందా? కొన్ని రోజుల్లో తెలిసిపోతుంది.





కొత్తవారిని ప్రోత్సహించాలి

– మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

"తెలుగు సినిమా పరిశ్రమకు కొత్త తరం అవసరం చాలా ఉంది. కొత్తవారు చేస్తున్న ఈ 'అష్టదిగ్బంధనం' సినిమా ఘనవిజయం సాధించాలని కోరుకుంటున్నాను. ఎందుకంటే కొత్తవారు చేస్తున్న ప్రయత్నాన్ని ప్రోత్సహించినప్పుడే మరిన్ని కొత్త సినిమాలు వస్తాయి'' అని తెలంగాణ సినిమాటోగ్రఫీ మినిస్టర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సూర్య భరత్ చంద్ర, ఇషికా ముఖ్య తారలుగా బాబా పీఆర్ దర్శకత్వంలో మనోజ్ కుమార్ అగర్వాల్ నిర్మిస్తున్న చిత్రం 'అష్టదిగ్బంధనం'. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ విడుదల చేశారు. మనోజ్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ – ''ఈ చిత్రం ద్వారా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచనున్నాం. ఒక వినూత్న కథాంశంతో బాబా పీఆర్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే 80 శాతం షూటింగ్ పూర్తయింది'' అన్నారు. ''హైదరాబాద్ నేపథ్యంలో సాగే హై వోల్టేజ్ యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ ఇది'' అని బాబా పీఆర్ అన్నారు. ''నటనకు అవకాశం ఉన్న పాత్ర చేస్తున్నాను'' అన్నారు సూర్య భరత్ చంద్ర. ''తెలుగులో నాకు ఇది మూడో సినిమా'' అన్నారు ఇషికా.

సంగీత దర్శకుడు చాంద్ బాషా మృతి



నృత్యదర్శకురాలు సుచిత్ర తండ్రి, గేయ రచయిత చంద్రబోస్ మామ, సంగీత దర్శకుడు చాంద్ బాషా (92) మృతి చెందారు. హైదరాబాద్ మణికొండలోని ఆయన స్వగృహంలో శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. చాంద్ బాషా దక్షిణాదిలో పలు సినిమాలకు సంగీత దర్శకునిగా చేశారు. తెలుగులో 'ఖడ్గ తిక్కన, బంగారు సంకెళ్లు, స్నేహమేరా జీవితం, మానవుడే దేవుడు', కన్నడంలో 'అమర భారతి, చేడిన కిడికి' వంటి పలు చిత్రాలకు స్వరాలందించారాయన. చాంద్ బాషాకి ముగ్గురు అమ్మాయిలు, ఒక కొడుకు ఉన్నారు. వారిలో సుచిత్ర కొరియోగ్రాఫర్‌గా, డైరెక్టర్‌గా (2004లో 'పల్లకిలో పెళ్లికూతురు' సినిమా తెరకెక్కించారు) సుపరిచితమే. జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో శనివారం ఉదయం చాంద్ బాషా అంత్యక్రియలు జరిగాయి. కాగా ఆయన మృతిపట్ల పలువురు సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు.